



# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు





ఏపీ ఈఏపీసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 13 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 40/ పేజీలు : 8 / వెల : రూ.5/-


## డీలిమిటేషన్ పూర్తయితే సుమారు

# 75 మంది మహిళలు అసెంబ్లీకి..

- తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలోపెట్టుకునే చేశాం
- మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు
- మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు
- "తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు
- ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు
- ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు
- మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది
- ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం
- స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం
- డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారు
- పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం
- దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం
- డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను
- డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం...
- రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు..
- ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు
- అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవే...ఏపీ సీఎం

**అమరావతి:** తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను



దృష్టిలోపెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసన సభలో ఆయన మాట్లాడారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు.తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలి సారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు."తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు.

..2వ పేజీలో



## పోలవరానికి మరో...

# రూ.2,705 కోట్లు... అడ్వాన్స్..!!

కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖల పచ్చజెండా

**ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.5,512 కోట్లు**

**ఇన్ని నిధులు కేంద్రం ఇవ్వడం ఇదే తొలిసారి**

పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సుమారు మరో రూ.2,705 కోట్లు అడ్వాన్స్‌గా విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపింది. త్వరలోనే ఆ నిధులు రాష్ట్రప్రభుత్వానికి, అక్కడి నుంచి సింగిల్ నోడల్ ఖాతాకు చేరనున్నాయి.

**అమరావతి** : పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సుమారు మరో రూ.2,705 కోట్లు అడ్వాన్స్‌గా విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపింది. త్వరలోనే ఆ నిధులు రాష్ట్రప్రభుత్వానికి, అక్కడి నుంచి సింగిల్ నోడల్ ఖాతాకు చేరనున్నాయి. తాజాగా ఇచ్చిన ఈ అడ్వాన్స్‌తో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం పోలవరానికి రూ.5,512 కోట్లు ఇచ్చినట్లయింది. ఇందులో రూ.5,048 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చినట్లే లెక్క. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాక 2014 నుంచి ఇప్పటివరకు ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఇంత మొత్తంలో కేంద్రం నిధులు ఇవ్వలేదు. పైగా గతంలో మొదట రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేస్తే ఆనక కేంద్రం రీయింబర్స్ చేసేది. అలాంటిది ఇప్పుడు ఒక్క ఆర్థికసంవత్సరంలోనే రూ.5వేల కోట్లకు పైగా అడ్వాన్స్‌గా ఇచ్చింది. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడం తోనే ఇది సాధ్యమైందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ ఇంత వేగంగా నిధులు రాబట్టిన దాఖలాలు లేవని పోలవరం అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే రూ.12,157 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. తర్వాత రూ.2,807 కోట్లు ఇచ్చింది. ఇందులో పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కొంత అయితే రూ.2,348 కోట్లు అడ్వాన్స్ నిధులే. అందులో 75% నిధులు ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే మరో విడత అడ్వాన్స్ నిధులు ఇస్తామని ప్రకటించింది. ఇందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం పనులు, పునరావాసం బిల్లులు చెల్లించి, ధ్రువీకరణ పత్రాలు సమర్పించింది. ఈ నేపథ్యంలో తాజాగా రూ.2,700 కోట్లు అడ్వాన్స్ ఇచ్చేందుకు ఫైలు ముందుకు కదిలింది.

**తొలుత రూ.1,300 కోట్లకే అనుమతి...** రెండోవిడత రూ.2,705 కోట్ల అడ్వాన్స్‌గా పోలవరం అధికారులు, పోలవరం అథారిటీ, కేంద్రజలశక్తి శాఖ వరకు ఫైలు నడిచినా ఆ తర్వాత ఆర్థికశాఖలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రూ.1,300 కోట్లే ఇచ్చేలా ఉత్తర్వులు సిద్ధమయ్యాయి. తిరిగి ఫైలు కేంద్ర జలశక్తికి చేరింది. రాష్ట్ర పెద్దలు కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తర్వాత మళ్లీ ఆ ఫైలులో కదలిక, మార్పు వచ్చాయి. దీంతో రూ.2,705 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ వారంలోనే ఆ నిధులు రాష్ట్రానికి రానున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్‌లో కేటాయించిన

..2వ పేజీలో

## ప్రతిపక్షాల విమర్శలను దీటుగా

# ఎదుర్కోవాలి

సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్

- ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలి
- అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు
- సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం
- ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవి
- సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలి..
- కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారు
- సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం

**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల



విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల

..2వ పేజీలో



## జగన్ చుట్టూ కోటరీ..

# బయటపడితేనే భవిష్యత్తు

జగన్ చుట్టూ కోటరీ ఉందని..
ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైయ్యా..
జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయింది..
అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పినట్లు సాయిరెడ్డి తెలిపారు
జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి
నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు : విజయసాయిరెడ్డి

..2వ పేజీలో

## దశలవారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్...

# బకాయిలు చెల్లిస్తాం..!!

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తిరిగి తీసుకువస్తాం

- గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్
- సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా
- విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది
- టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది
- పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తాం
- పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నాం..భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించాం
- 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యం..కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తాం
- పుస్తకాల్లో ప్రతి ఛాప్టర్‌కు క్యూఆర్ కోడ్ అమలు చేస్తున్నాం..విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



**అమరావతి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తిరిగి తీసుకువస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు.

**టీచర్లపై పెట్టిన కేసులు మాఫీ చేసే బాధ్యత మాది...** జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు. పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు.

**టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తాం..** రాబోయే 5 ఏళ్లలో చిక్కీల కింద రూ.240 కోట్లు, కోడి గుడ్లపై రూ.144 కోట్లు ప్రభుత్వం సేవ్ చేస్తుందని,చాలా పారదర్శకంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ సొమ్ము ఆదా చేశామన్నారు. ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యమని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తామన్నారు. పుస్తకాల్లో ప్రతి ఛాప్టర్‌కు క్యూఆర్ కోడ్ అమలు చేస్తున్నామన్న లోకేశ్.. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' గా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అమరావతిలో ప్రపంచస్థాయిలో టీచర్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీనియారిటీ జాబితాను ప్రకటించామని, జాబితాపై అభ్యంతరాలు తీసుకున్న తర్వాత ఆన్‌లైన్ చేస్తామన్నారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తామని, డీఎస్సీ నోటిఫికేషన్ తప్పకుండా విడుదల చేస్తామన్నారు. ఈ ఏడాదిలోపే ఉపాధ్యాయులను నియమించే బాధ్యత తీసుకుంటామన్నారు.

సూర్య

గురువారం 13 మార్చి, 2025

# జగన్ చుట్టూ కోటరీ.. బయటపడితేనే భవిష్యత్తు

**జగన్ చుట్టూ కోటరీ ఉందని..**
**ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైయ్యా..**
**జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయింది..**
**అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పినట్లు సాయిరెడ్డి తెలిపారు**
**జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి**
**నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు : విజయసాయిరెడ్డి**

జగన్ చుట్టూ కోటరీ ఉందని.. ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. **అమరావతి:** జగన్ చుట్టూ కోటరీ ఉందని.. ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పినట్లు సాయిరెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసులో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "కోటరీ నుంచి బయటపడితేనే జగన్‌కు భవిష్యత్తు ఉంటుంది. జగన్ చుట్టూ కొందరు నేతలు కోటరీగా ఏర్పడ్డారు. జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు" అని వ్యాఖ్యలు చేశారు.

**కర్త.. కర్మ.. క్రియ.. విక్రాంత్‌రెడ్డి..** "కాకినాడ పోర్టులో వ్యాపారం చేశారా? లేదా? కోట్లు ఆర్జించారా? అన్న విషయం నాకు తెలియదని సీఐడీ విచారణలో చెప్పా. గతంలో సీబీఐ, ఈడీ కేసుల్లో జేడీ లక్ష్మీనారాయణ నన్ను ఏ2గా చేర్చారు. ఇప్పుడు కాకినాడ పోర్టు కేసులో కూడా ఏ2 ఉంచారు. అంతే తప్ప నేను చేసిందేమీ లేదు. ఏ2ను నాకు ఒక స్టాండడైజ్ చేశారు. ఈ కేసు రిజిస్టర్ అయినప్పుడు వైసీపీలోనే ఉన్నాను. అప్పుడు నాకు పూర్తి వివరాలు తెలియవు. ఈరోజు నాకు పూర్తి అవగాహన వచ్చింది. ఎవరు చేశారు? ఎలా చేశారు? అన్న విషయాలు తెలిశాయి. 'జగన్‌మోహన్‌రెడ్డిని కేసు నుంచి పక్కకు తప్పించడానికి మీరూ, విక్రాంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారా' అని అడిగారు.



అవన్నీ నాకు తెలియవని చెప్పాను. నేను ఒక్కటే చెబుతున్నా, మా అల్లుడు శరత్ చంద్రారెడ్డి కంపెనీ విషయంలో నేను జోక్యం చేసుకోను. ఎవరికీ ఉద్యోగం కూడా ఇవ్వమని అడగను. నాకు కుటుంబ బంధాలే ముఖ్యం. జగన్ మోహన్‌రెడ్డి ప్రమేయ ఉందా? అని అడిగారు. నాకు తెలిసినంత వరకూ కేవీరావు, శరత్ చంద్రారెడ్డికి డీల్ చేసింది.. కర్త కర్మ క్రియ విక్రాంత్‌రెడ్డేనని చెప్పాను. అవసరమైతే పిలుస్తామని అన్నారు. ఈ కేసు ఇక్కడితో ఆగినా, ఆగకపోయినా నాకు వచ్చే నష్టం లేదు. నేను కేవీరావుతో మాట్లాడినట్లు నిరూపించండి. నేను ఎవరి దగ్గరా ప్రతిఫలం ఆశించలేదు"

**మూడున్నరేళ్లు అవమానాలు పాలయ్యా!...** "వైసీపీలో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు నాకూ మా నాయకుడికి మధ్య అభిప్రాయ భేదాలు సృష్టించి, జగన్‌మోహన్‌రెడ్డి మనసు విరిచే ప్రయత్నం చేసి, విజయం సాధించారు. మూడున్నర సంవత్సరాల పాటు అవమానాలు పాలయ్యా. నేను దిగిన ప్రతి మెట్టు ఇంకొకరు పైకి ఎక్కడానికి ఉపయోగపడింది. దీంట్లో చాలా మంది పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారు. ఈ పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు నేను ఏవిధంగానూ నష్టపోవడం లేదు. చిత్తశుద్ధితో పనిచేశా. ఇప్పుడు కూడా జగన్‌మోహన్‌రెడ్డి బాగుండాలని కోరుకుంటున్నా. జగన్ చుట్టూ ఉన్న కోటరీ నుంచి ఎప్పుడు బయటపడతారో ఆ రోజు ఆయనకు భవిష్యత్ ఉంటుంది. ఇంతకన్నా ఏమీ చెప్పలేను"

**కోటరీ వల్లే జగన్‌కు దూరమయ్యా!...** "బయట నుంచి సమాచారం వెళ్లాలన్నా, ఆయనకు కొత్త వారిని పరిచయం చేయాలన్నా ఈ కోటరికీ ఏదో ఒక రకంగా లాభం ఉండాల్సిందే. అప్పుడే దేవుడి దగ్గరకు పంపుతారు. అక్కడ జరిగేది అదే. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు. దీని వల్ల అతడితో పాటు పార్టీ, ప్రజలు అందరూ నష్టపోతారు. ఈ కోటరీ వల్లనే ఆయనకు దూరమయ్యా. జగన్‌మోహన్‌రెడ్డిగారితో మాట్లాడినప్పుడు చాలా స్పష్టంగా చెప్పా. 'మీ మనసులో స్థానం లేనప్పుడు ఈ పార్టీ కొనసాగాల్సిన అవసరం లేదు. అందుకే వెళ్లిపోతున్నా. చుట్టూ ఉన్న వాళ్ల మాటలు విని తప్పుదోవ పట్టొద్దు. మీకు నిజాలు, అబద్ధాలు ఎవరు చెబుతున్నారో పూర్తిగా అర్థం చేసుకుని నిర్ణయం తీసుకోండి. అప్పుడే ప్రజలకు ఉపయోగ పడతారు. భవిష్యత్‌లోనూ మీరు ప్రజలకు సేవ చేయాలి. ఈ చుట్టూ ఉన్న వాళ్ల మాటల వినొద్దు' అని చెప్పాను. తిరిగి ఆ పార్టీలో చేరే ఉద్దేశం నాకు తెలియదు. 'ఘర్ వాపసీ' నాకు అప్లయ్ కాదు. ఇప్పుడు నేను వ్యవసాయం చేసుకుంటున్నా. వేరే రాజకీయ పార్టీలో చేరే ఉద్దేశం ఇప్పటివరకూ లేదు" అని విజయ్ సాయిరెడ్డి తెలిపారు.

## ప్రతిపక్షాల విమర్శలను దీటుగా ఎదుర్కోవాలి

**(మొదటిపేజి తరువాయి)** హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అస హనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుంద న్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు.

## ఏపీ ఈఏపీసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల..

**ఈ వారంలోనే ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఏపీ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 (ఈఏపీసెట్) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి (%ూూరాజఎజు%) ప్రకటనల విడుదల చేసింది. ఈ ఏడాది కూడా ఈఏపీసెట్ పరీక్షను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే) నిర్వహించనుంది. ఈఏపీసెట్ 2025లో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఏపీలోని యూనివర్సిటీలు, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్, అఫిలియేటెడ్ ప్రొఫెషనల్ కాలేజీల్లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మార్చి 15వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్ దరఖాస్తులు ఏప్రిల్ 24, 2025వ తేదీ వరకు కొనసాగుతాయి. ఇక ఏపీ ఈఏపీసెట్ 2025 పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో మే 19 నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు మే 19, 20 తేదీల్లో పరీక్షలు జరుగుతాయి. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు మే 21 నుంచి 27వ తేదీ వరకు జరుగుతాయి. దరఖాస్తులకు సంబంధించిన విద్యాప్రమాణాలు, అర్హతలు, ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీలు, పరీక్షల సిలబస్ వంటి ఇతర వివరాలు వివరణాత్మక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత చెక్ చేసుకోవచ్చు.

**ఆర్ఆర్‌బీ రైల్వే లోకో పైలట్ సీబీటీ**

**॥ సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు విడుదల.. పరీక్ష తేదీలు ఇవే...** రైల్వే శాఖ అసిస్టెంట్ లోకో పైలట్ సీబీటీ- 2 పరీక్షల సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను తాజాగా విడుదల చేసింది. రెండో విడత పరీక్షకు ఎంపికైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి సిటీ ఇంటిమేషన్ స్లిప్పులోని వివరాలు తెలుసుకోవచ్చు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సీబీటీ I ఫలితాలను, కట్‌ఆఫ్ మార్కులను విడుదల చేయగా అందులో మొత్తం 1,251 మంది అభ్యర్థులు సీబీటీ-2 పరీక్షకు ఎంపికయ్యారు. సిటీ ఇంటిమేషన్ వివరాల్లో ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్ నెం.9513631459 ను సంప్రందించవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. పరీక్షకు నాలుగు రోజుల ముందుగా అడ్మిట్ కార్డులు విడుదల చేస్తారు. మార్చి 19, 20 తేదీల్లో పరీక్షలు జరుగుతాయి.

## డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి..

**(మొదటిపేజి తరువాయి)** ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవే. " అని చంద్రబాబు తెలిపారు

## పోలవరానికి మరో... రూ.2,705 కోట్ల అడ్వాన్స్

**(మొదటిపేజి తరువాయి)** నిధులన్నీ వచ్చినట్లే. రాబోయే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.5,936 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. పాత నిధులు పూర్తిగా, ఇప్పుడు ఇచ్చిన నిధుల్లో 75% ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఏప్రిల్ తర్వాత మళ్లీ కొత్త నిధులు తీసుకోవచ్చు. ప్రస్తుత నిధులతో ఆరు నెలల పాటు పోలవరం పనులకు ఎలాంటి ఢోకా ఉండబోదని అధికారులు పేర్కొంటున్నారు.

**వరుసగా పోలవరం భేటీలు...** పోలవరం ప్రాజెక్టుపై త్వరలో వరుస భేటీలు జరగనున్నాయి. మార్చి 18న కేంద్ర జలసంఘంలోని డిజైన్ల విభాగం డైరెక్టర్ ఒక సమావేశం ఏర్పాటుచేశారు. కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సమావేశానికి ముందు ఇలాంటి సమావేశం ఒకటి ఉంటుంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ పురోగతిని సమీక్షించేందుకు మార్చి 17న ఒక సమావేశం ఏర్పాటుచేసింది. పోలవరంపై అంతర్రాష్ట్ర అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీంకోర్టులో ఉన్న కేసు అనుసంధానంగా తెలంగాణ రాష్ట్రంలోని అంశాలు పరిష్కరించేందుకు మార్చి 27న ఒక సమావేశం పోలవరం అథారిటీ ఏర్పాటుచేసింది.

# ఈనెల 14న పిఠాపురంలో జనసేన జయకేతనం సభ...

## పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల

మార్చి 14న జనసేన 12వ ఆవిర్భావ సభ నిర్వహించబోతున్నా మని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేరు పెట్టినట్లు వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద నిర్వహించే జయకేతనం సభ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు జయకేతనం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జయకేతనం సభకు ఏపీ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, మహిళలు, పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని నాదేండ్ల మనోహర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిర్వహించబోయే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ వెల్లడించారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వివరించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు



శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని, ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టామని నాదెండ్ల పేర్కొన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మనోహర్ వెల్లడించారు. భారతదేశ రాజకయా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైసీపీ నేతలు రోడ్డెక్కితే బయటపడేది
# వారి అరాచకాలే

**ఫీజు రీయింబర్స్ గురించి వైసీపీ మాట్లాడడం హాస్యాస్పదం**
**గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధుల్ని కూటమి చెల్లించింది**
**కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్ని కొట్టేసేందుకు పేర్ని కుట్ర**
**జీవో నెం. 340 గురించి పేర్ని నాని అండ్ కో చదువుకోవాలి**
**స్టేటస్ కో ఉన్న భూముల్లో నిర్మాణాలు ఎలా కడతారు..?**
**వైసీపీ నేతల డ్రామాలపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం**

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 12సూర్య న్యూస్:** వైసీపీ నేతల డ్రామాలు,వీధి నాటకాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విద్యా వ్యవస్థ విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీసే లక్ష్యంతో విద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేశాం. విద్య వైద్య రంగాలతో పాటు మానవ వనరుల



అభివృద్ధి కోసం చేసే ప్రతి పైసా కూడా పెట్టుబడేనని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలి. గతంలో విద్యార్థులు చదువుకునే కాలేజీలకు ఫీజులు చెల్లించి బకాయిలు లేకుండా చూసుకున్నాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తల్లిదండ్రుల ఖాతాల్లో వేయడంతో, కాలేజీలకు చెల్లించని సమయంలో విద్యార్థులు అవస్థలు పడాల్సి వచ్చింది. కూటమి అధికారంలోకి రాగానే ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో అన్ని కాలేజీలకు కీలకమైన ఆదేశాలిచ్చాం.బకాయిల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడానికి వీల్లేదని ఆదేశించాం. జగన్ రెడ్డి పెట్టిన బకాయిల్లో రూ.750 కోట్లు ఇప్పటికే చెల్లించాం. జగన్ రెడ్డి అండ్ కో రోడ్డెక్కి పోరాడుతామంటే పోయేది వారి పరువే. వారు చేసిన అరాచకాలన్నీ బయటపడతాయని గుర్తుంచుకోవాలన్నారు. ఏ కాలేజీకి కూడా బకాయిలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.ప్రజా సమస్యలపై జగన్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే..తక్షణమే అసెంబ్లీకి రావాలి. అసెంబ్లీకి వస్తే బండారం మొత్తం బయటపడుతుందనే భయంతో అసెంబ్లీకి రాకుండా వీధుల్లో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు.ఐదేళ్లు అధికారంలో ఉన్నపుడు దొంగ జీవోలు, దొంగ ఆదేశాలతో రాష్ట్రాన్ని లూటీ చేసి ఇప్పుడు రోడ్డెక్కితే ప్రజలు చూస్తూ ఊరుకోరు.బందరుకు వన్నెతెచ్చిన పట్టాభిసీతారామయ్య పేరుతో మెమోరియల్ కట్టేందుకు ప్రయత్నిస్తే ఇప్పటికీ మున్సిపాలిటీలో తీర్మానం చేయకుండా అడ్డుకుంటున్న పేర్ని నాని పార్టీ కార్యాలయం పేరుతో డ్రామాలు సరికాదు. ఆంధ్రా బ్యాంకు, యూనియన్ బ్యాంకు మెమోరియల్ కోసం ముందుకు వచ్చినా ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేశారు.పార్టీ కార్యాలయం పేరుతో రూ.50 కోట్ల విలువైన భూమిని కొట్టేయాలనుకోవడం దుర్మార్గం. జీవో నెం. 340 ప్రకారం ఏడాది కాలంలో నిర్మానాలు చేయాలి. అదే సమయంలో కోర్టు స్టేటస్ కో ఇచ్చిన భూమికి జిల్లా అధికారులెవ్వరూ ఇంకా పొజిషన్ ఇవ్వకుండా నిర్మాణాలు ఏ విధంగా చేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో అక్రమ కట్టడాలంటూ ప్రజావేదికను కూల్చేశారు.కానీ నేడు అక్రమ కట్టడాలను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని అధికారులు భావిస్తున్నారు. జగన్ రెడ్డి అండ్ కో వీధి నాటకాలను మానుకోకపోతే ప్రజలు మరింత కఠినమైన తీర్పులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## చంద్రబాబు నాయుడు కాలనీ త్రాగునీరు డ్రైనేజీ సమస్యలతో
# సతమతం అవుతున్న ప్రజలు

**దేవరపల్లి మార్చి 12 సూర్య న్యూస్** చంద్రబాబు నాయుడు కాలనీ లో త్రాగునీరు డ్రైనేజీ రోడ్లు సమస్యల తో సతమతమవుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు సిపిఎం రాష్ట్ర వ్యాప్త ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం సిపిఎం బృందం దేవరపల్లి చంద్రబాబు నాయుడు కాలనీలో పర్యటించింది. ఈ సందర్భంగా బృందం దృష్టికి వారి సమస్యలను స్థానిక ప్రజలు విన్నవించడం జరిగింది. కాలనీ ఏర్పడి 25 సంవత్సరాల్లో గడుస్తున్నా పక్క డ్రైనేజీ వ్యవస్థను ఇంతవరకు



ఏర్పాటు చేయలేదు అన్నారు వర్షాకాలంలోనూ నీరు రోడ్లపై చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.అండర్ డ్రైనేజీ సిస్టం పనిచేయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుందని తెలిపారు త్రాగునీరు సదుపాయం లేకపోవడం వల్ల కిలోమీటర్ దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని పైప్ లైన్లు వేసినప్పటికీ మోటార్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల తాగునీరు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి ఎస్ భగత్ మాట్లాడుతూ ఓట్ల ఆలోచన తప్ప ప్రజా సమస్యలపై పాలకులకు పట్టడం లేదని అన్నారు తక్షణమే పాలకులు స్పందించాలని లేకపోతే స్థానికులతో కలిసి ఆందోళన చేపడు తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు, పిన్నమనేని సత్యనారాయణ, కే రత్నాజీ, అయినపర్తి శ్రీనివాసరావు, స్థానిక ప్రజలు అడపా సూర్యారావు, అడపా గోవర్ధన్, తానికి రామకృష్ణ, నువ్వుల కుమారి, టేకుల మోహన్, షేక్ బాషా, షేక్ మీరాభి, తుంగుడి బన్నీ గుంజే కుమారి, ఆకుల వెంకటేష్, ఖండవల్లి అనంతలక్ష్మి తదితరులు బృందంతో పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై అధికార పార్టీ
# నాయకుడి దౌర్జన్యం

**ప్యాపిలి మార్చి 12 సూర్య న్యూస్ :** పట్టణంలో నివాసం ఉంటున్న చిట్యాల మనోరమ భర్త పేరు చిట్యాల ఎల్లప్ప సర్వే నెంబరు 293 నందు 7 సెంట్లు ప్లాటు డోన్ పట్టణానికి చెందిన



మర్రి గోవిందరాజులు తో కొనుగోలు చేసి, రిజిస్టర్ కూడా చేయించుకున్నామని కానీ ఈ ప్లాటుకు ఎలాంటి సంబంధం లేనటువంటి వ్యక్తి యర్రగుంట పల్లెకు చెందిన బత్తుల రామేశ్వర్ రెడ్డి వురాఫ్ బత్తుల రమేష్ రెడ్డి రాజకీయ అండదండలు చూసుకుని ఈ ప్లాటు తనదని దౌర్జన్యం చేస్తున్నారని ఎరుకల సేవా సంఘం రాయలసీమ అధ్యక్షులు మానుపాటి సూర్యుడు, వివిధ ఎరుకల సంఘాల నాయకులు బాధితురాలితో కలిసి స్థానిక సీఐ వెంకట్రామిరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ రెడ్డి స్థానిక రాజకీయ నాయకుల ద్వార చరవాణిలో భయభ్రాంతులకు గురి చేశారని ఆ ప్లాట్ వదిలి వెళ్ళకపోతే చంపుతామని, తమ ప్లాట్ వద్దకు బత్తుల రమేష్ రెడ్డి వచ్చి ఈ ప్లాట్ వదిలి వెళ్లాలి అని కులం పేరుతో దూషించారని . కావున ఇతని పైన ప్యాపిలి పోలీస్ స్టేషన్ నందు ఏపీ ఎరుకల సేవా సంఘం, ఇతర గిరిజన సంఘాల సహకారంతో ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు చేయవలసినదిగా కోరడమైనదని. బత్తుల రమేష్ రెడ్డి మనోరమ పై దౌర్జన్యానికి పూనుకోవడానికి ముఖ్యకారకుడు పెనుబడి ఎరుకల మధు కుమార్ అని అతని పైన కూడా చీటింగ్ కేసు నమోదు చేయలని, కుల ద్రోహి అయినటువంటి మధు కుమార్ ను ఏపీ ఎరుకల సేవా సంఘం నుండి కులము నుండి బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమం లో ఎరుకలి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# డీమార్ట్కి డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ..?

**డ్రైనేజీ వ్యవస్థ లేని డిమార్ట్ ఎన్ఓసి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు**

**మోటార్లతో మురుగునీరు తోడి రోడ్లపైకి వదిలేస్తున్న డీమార్ట్ సిబ్బంది**

**విశాఖపట్నం ఫిబ్రవరి12 సూర్య న్యూస్** జీవీఎంసీ జోన్5,57వార్డు మురళి నగర్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుంది పైకి అందంగా ఆర్భాటంగా కనిపిస్తున్న డిమార్ట్కి ఒక




సమగ్రమైన డ్రైనేజీ వ్యవస్థ లేదు అంటే నమ్మశక్యంగా లేదు కదా..! ఇది ముమ్మాటికీ నిజం ప్రధాన రహదారులో ఊర్వశి జంక్షన్ కూడలి వద్ద నూతనంగా నిర్మించిన డిమార్ట్ కి సరేనా డ్రైనేజీ వ్యవస్థ లేదు అసలు డిమార్ట్ కి డ్రైనేజీ సిస్టం లేకుండా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఎలా ఎన్ఓసి ఇచ్చారు.రోజుకి కొన్ని వేలమంది సందర్శించి డీమార్ట్ లో టాయిలెట్స్ వాడుతూ ఇతర కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు మరి ఈ వ్యర్థమైననీరంతా ఎక్కడికి పోతుంది ఇదంతా ఒక పెద్ద గుంతలో నిలువు చేసి దానిని పైపుల ద్వారా డిమార్ట్ వెనకాల ఉన్న స్థలాల్లోకి ఈ వ్యర్థపు నీటిని వదిలేస్తున్నారు.తద్వారా ప్రజలు అనారోగ్యాలు బారిన పడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి పెద్ద పెద్ద షాపింగ్ మాల్కో అధికారులు అనుమతి ఇవ్వడం కాదు జడ్సీ స్థాయి పరిరక్షణ జోన్5లో లోపించింది డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ప్లాన్ అప్రూవల్ చేయకూడదు ఒకవేళ చేసే అవకాశాలు ఉన్నా ఎన్ఓసి ఇవ్వకూడదన్న విషయం అధికారులకు తెలియదా సామాన్యుల పైన ఆంక్షలు ఇటువంటి పెద్దపెద్ద బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలపై అధికారులు పర్యవేక్షణ ఉండదా.దీనిపై పూర్తి విచారణ విశాఖ జిల్లా కలెక్టర్,జీవీఎంసీ కమిషనర్ పర్యవేక్షించే డిమార్ట్ కి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అంతవరకు వాణిజ్య సముదాయాన్ని అనుమతించకూడదని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మధ్యాహ్నం భోజన పథక కార్మికుల
# వేతనాలు పెంచాలి

**ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు**

**చింతలపూడి మార్చి 12 సూర్య న్యూస్** డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల వేతనాల పెంపుకై మార్చి 19 విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం



చేయండి. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు. ఈరోజు చింతలపూడి సిపిఐ కార్యాలయంలో మార్చి 19, న విజయవాడ లో జరుగుతున్న మహా ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు వేతనాలు నెలకు పదివేలు ఇవ్వాలని, ఎలాంటి కారణాలు లేకుండా అర్ధాంతరంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని,రాజకీయ వేధింపులు ఆపాలని,ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30 రూపాయల మెసేజ్ చార్జీలు పెంచాలని, ప్రతినెలా బిల్లులు వేతనాలు పెండింగ్ లేకుండా చేయాలని ప్రమాదపు టంచుల్లో పనిచేస్తున్న వీరికి హెల్త్ కార్డు ఎక్స్రేసియా అవకాశం కల్పించాలని, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలతో పాటు గ్రాడ్యుటి ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ నెల 19,వ తేదీన జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొంగర శాంత, పద్మ,రమాదేవి, భూక్య శాంత, బత్తుల నాగమణి, చిన్ను కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిసిన
# ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్

**ఆలూరు (రూరల్) మార్చి 12 సూర్య న్యూస్:** విద్యుత్ శాఖ పరంగా ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని బుధవారం



ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మంగళగిరిలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిసి నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం లోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే తాలూరు నియోజకవర్గం అత్యంత వెనుకబడ్డ నియోజకవర్గం అని ఈ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గల రైతులకు విద్యుత్తు ట్రాన్స్ఫర్ చేయడానికి అలాగే సోలార్ పాయింట్ ఏర్పాటు చేయాలని దాని ద్వారా నీటి సౌకర్యం గల పొలాలకు విద్యుత్ మోటార్ల ద్వారా నీతి సరఫరా చేయటానికి ఎంతో దోహదపడుతుందని ఈ సౌకర్యాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి చేయాలన్నారు. ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం చేసేందుకు కావలసిన అవసరాలను సైతం తీర్చాలని విన్నవించారు.

## నిరుద్యోగ యువతి, యువకులకు అందిన అవకాశాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్**

**ఆత్రేయపురం మార్చి 12 సూర్య న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులు అందిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే



తనయుడు బండారి సంజీవ్ అన్నారు.ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా సౌర విద్యుత్ వినియోగం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరగనుంది అన్నారు. రావులపాలెంలో 10 రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మీ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లితండ్రులకు భార్యాభర్తలకు అండగా నిలవాలని కోరుతున్నాను అన్నారు. ఆసక్తి, అర్హత గలవారి వివరాలు, బయోడేటా తెలిపిన మెయిల్ ఐడీకి%ఝఅఝతీబఖఅయివవజశీట-టఱవవఏస్త్రఝఅశ్రీ%.కామ్ పంపించాల్సిందిగా కోరుతున్నామన్నారు. విద్యార్థతలు: ఐటీఐ, డిప్లొమా (ఎలక్ట్రికల్), బీటెక్ (ఈసీఈ / ఈఈఈ) దరఖాస్తులకు చివరి తేదీ 15 మార్చి 2025 మెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, 9603623868శిక్షణ తరగతులు నిర్వహించు స్థలం :రావులపాలెం బాయ్స్ హై స్కూల్ లో జరుగుతుందన్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక సేవా గుణంను అలవర్చుకోవాలి

**ఆదోని డివిజన్ ఉప విద్యాధికారి వెంకట రమణారెడ్డి**

**ఇంటిగ్రేటెడ్ హాస్టల్ 10వ విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు పంపిణీ**

**నందవరం మార్చి 12 సూర్య న్యూస్** ప్రతి ఒక్కరూ సామాజిక సేవాగుణమును పెంపొందించుకోవాలని ఆదోని







డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణారెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన నందవరం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పెన్నులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పత్రికా విలేకరిగా పనిచేస్తున్న విశ్వనాథ్ తన తండ్రి జ్ఞాపకార్థం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పెన్నులు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడ న్నారు. అదేవిధంగా సమాజంలో నివసిస్తున్న మనమందరము ఎంతో కొంత సమాజం నకు సేవ్ చేసినట్లయితే భగవంతునికి సేవ్ చేసినట్లేనని అన్నారు. మండల విద్యాధికారి రఘునాథ్ మాట్లాడుతూ పత్రిక విలేకరిగా పనిచేస్తూ ప్రజలకు ఒకవైపు సేవ చేస్తూ మరోవైపు ఈ విధమైన విద్యార్థులకు తన వంతు సహాయం అందించడం నిజంగా ఎంతో సంతోషదాయక మన్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరము ఈయన తన తండ్రి రామకృష్ణ పేరుమీద ప్రతి సంవత్సరము ఏదోరకంగా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు జరుగుతుందన్నారు. అనంతరం దాత విశ్వనాథ్ మాట్లాడుతూ నేను చేసే ఈ సేవ గుడిలో మెల్లని ఇది చాలా చిన్న సహాయమని ఆ భగవంతుడు నాకు ఇచ్చిన దానిలో కొంత సహాయం చేశానని ఇందులో నా గొప్పతనం ఏమి లేదన్నారు. నేను విద్యార్థులకు అందించిన ఈ ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకొని మంచి ఫలితాలు అందించినట్లయితే నాకు చాలా సంతోషమన్నారు.ఈ కార్యక్ర మంలో ఆదోని డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటర మణారెడ్డి, మండల విద్యాధికారి రఘునాథ్, సిఆర్ఎంటి ఉరుకుందు, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి క్రాంతికుమార్,ట్యూటర్ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**పామిడి మార్చి 12 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తారజంగా హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత విద్యార్థుల జీవితాలతో



చెలగాటలాడుతున్న సంగతి తెలిసినదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతి ఒక్క జిల్లా కేంద్ర కార్యాలయం దగ్గర ర్యాలీ నిర్వహించాలన్నారు ర్యాలీకి గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి పట్టణ కన్వీనర్ పట్టణంలో ఉన్నటువంటి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జై వైయస్సార్ జై జై వైయస్సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వచ్చిన తర్వాత విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్న విద్యార్థుల కోసం 3900 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఎందుకంటే విద్యార్థులు ఎంతోమంది ఇబ్బందులకు గురి అవుతున్నారు ఏది ఏమైనా వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీతిరుపతమ్మ అమ్మవారి సేవలో
# బిజెపి నేత వీర్రాజు



**జగ్గయ్యపేట మార్చి12 సూర్య న్యూస్ :** బీజేపీ నాయకులు,ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు బుధవారం నియోజకవర్గంలోని పెనుగంచిప్రో లు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతి అమ్మవారు గోపయ్య స్వాములను దర్శించుకొన్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కార్యనిర్వా హణాధికారి,ఆలయ పూజారులు పూజల తర్వాత అమ్మవారి చిత్రపటం,తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం .అందుబాటులోనున్న కార్యకర్తలతో కలిసి కుశల ప్రశ్నలు వేసి సరదాగా గడిపారు.

## ఆర్గానిక్ సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు
# ఆరోగ్యానికి ఎంతో మేలు

**ఐటిడిఏ పిఓ బి రాహుల్**

**బూర్గంపాడు మార్చి 12 సూర్య న్యూస్:** ప్రజల ఆరోగ్యాన్ని హాని తలపెట్టే పంటలు కాకుండా ఆర్గానిక్ సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని



అటువంటి పంటలు పండించే విధంగా ఆదివాసి గిరిజన రైతులకు సాగులో మెలకువలు సూచనలు సలహాలు అందించాలని అభ్యుదయ రైతు లక్ష్మారెడ్డి ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అభినందించారు. బుధవారం బూర్గంపాడు మండలం గుట్ట లక్ష్మీపురం గ్రామంలోని అభ్యుదయ రైతు సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న పుచ్చకాయల పంట, మిరప పంట, జామకాయ పంటలను ఆయన పరిశీలించారు. పంటలు సాగు చేస్తున్న విధానాన్ని యాజమాన్య పద్ధతుల గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందడానికి ఆర్గానిక్ పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. అభ్యుదయ పామాయిల్ మొక్కలు పెంచుతూ అంతర్ పంటలుగా రైతు సాగు చేస్తున్న పుచ్చకాయ పంట మరియు మిరప సాగు చేస్తున్న విధానం చాలా బాగుందని అన్నారు. 20 లక్షల ఖర్చుతో 20 ఎకరాలలో పుచ్చకాయ పంట సాగు చేస్తున్నానని, ఎకరానికి అసాధారణమైన పుచ్చకాయ దిగుబడి వస్తుందని, కలకత్తా వారు అందించే ఈ మ్యాక్స్ విత్తనం ద్వారా ఈ పంట సాగు చేస్తున్నానని మార్కెటింగ్ సౌకర్యం కూడా కలకత్తా వారే కొనుగోలు చేస్తారని, 70 రోజులలో జాగ్రత్తగా కాపాడుకుంటే పంట చేతికి వస్తుందని, ఎకరానికి 25 టన్నుల పుచ్చకాయ దిగుబడి వస్తుందని అలాగే పొన్నుస్వామి సేంద్రియ ఎరువులతో పండించే మిరప తోట నాలుగు ఎకరాల వరకు చేస్తున్నానని ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని పిఓకి తెలిపారు. ఎటువంటి హానికరం లేకుండా ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్న లక్ష్మారెడ్డిని గిరిజన రైతులు ఆదర్శంగా తీసుకొని సేంద్రియ పంటలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ ఉదయ భాస్కర్, హార్టికల్చర్ అధికారి వేణుమాధవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీ కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం మార్చి 12 సూర్య న్యూస్** : ఆలమూరు మండలం సంధిపూడి గ్రామానికి చెందిన వ సూరపరెడ్డి పుల్లయ్య నాయుడు వారి సతీమణి మహేశ్వరి దంపతులు కుమార్తె, లిఖిత, పేరున జగన్మోహిని కేశవ గోపాల స్వామి అన్నదాన పథకం అభివృద్ధికి




రూ.6,000 విరాళంగా అందజేశారు. ఆలయ ఈవో భాగవతల వెంకటరమణమూర్తి దాతలకు స్వామి వారి చిత్రపటం, ఆశీర్వచనం చేయించి, శేష వస్త్రంతో సత్కరించారు.

# పది పరీక్షా సమయం..పరీక్షలంటే భయపడి కాదు ఇష్టపడి చదవాలి

**ఒత్తిడికి లోను కాకుండా విద్యార్థులు తమ సొంత బుద్ది బలంతో పరీక్షలకు సిద్ధం కావాలి**

**అక్షర దోషాలు లేకుండా, నిపుణుల సూచన మేరకు పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు ఉపాధ్యాయుల సూచనలు**

**హొళగుంద మార్చి 12 సూర్య న్యూస్:** ఈనెల 17వ తేదీన పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని, పరీక్షల నేపథ్యంలో విద్యార్థులలో ఇప్పటికే టెన్షన్ మొదలైంది. పరీక్షలు అంటే విద్యార్థులు టెన్షన్ పడకుండా భయపడకుండా పరీక్షలను కష్టమని భావించకుండా, ఇష్టంతో పరీక్షలు ఎదుర్కొంటే ఫలితాలు కూడా వారు అనుకున్నదిగా వస్తాయని నిపుణులు అంటున్నారు. చాలామంది విద్యార్థులు పరీక్షలంటే భయపడుతూ ఒత్తిడికి గురవుతూ మంచి మార్కులు సాధించాలన్న తపనతో పరీక్షల ముందు ఒత్తిడికి లోనవుతారు. అలాకాకుండా విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా, పరీక్షలు అంటే భయంతో కాకుండా సమయస్ఫూర్తి మరియు ఒత్తిడికి తలగకుండా పరీక్షలను ధీటుగా ఎదుర్కొంటే పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చు అని స్థానిక మండల ఎంఈఓ 1,2 జగన్నాథం,సత్యనారాయణ లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పది పరీక్షల కోసం ఇప్పటికే ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచితంగా ప్రయాణం అంటూ పది విద్యార్థులకు ఉచిత అవకాశాన్ని కల్పించింది. అలాగే పదవ తరగతి పరీక్షల నిమిత్తం గత డిసెంబర్ నెల నుండి ఇప్పటిదాకా విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా పరీక్షల నిర్వహణ చేపట్టడం కోసం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి వారిలో భయాన్ని దూరం చేయాలన్న నెపంతో పక్కా ప్రణాళికను మంత్రి నారా లోకేష్ తయారు చేశారని ఎంఈఓ లు తెలిపారు.





**పరీక్షలకు విద్యార్థులలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి నైపుణ్యాన్ని పెంచాం - నజీర్ అహ్మద్**

హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు.ఈనెల 17వ తేదీన జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ఇప్పటికే గత మూడు నెలలుగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో ఉన్న నైపుణ్యాన్ని మరింతగా పెంచామని హొలగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల నిమిత్తం ఎలాంటి అక్షర దోషాలు లేకుండా,భయాందోళనలకు గురికాకుండా ఆయా సబ్జెక్టులలో నైపుణ్యతను పెంచి వారికి సులువుగా సబ్జెక్టులు అర్థమయ్యేలా సిలబస్సు కూడా పూర్తిగా విషయసూచికమేరా విద్యార్థులకు ఒకటికి రెండుసార్లు అర్థమయ్యేలా ఉపాధ్యాయులతో విషదీకరించామన్నారు. అలాగే మంచి ఉత్తీర్ణత సాధించగలిగే విద్యార్థులతో పాటు మధ్యం స్థాయిలో ఉన్న విద్యార్థులకు కూడా పాఠ్యపుస్తకంలోని విషయ సంగ్రహణ పూర్తిగా అర్థమయ్యేలా ప్రయోగ రీతిలో వారికి ఒకటికి రెండుసార్లు చిన్నచిన్న ఉదాహరణలతో పాటు విషయం అర్థమయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణను అందించారని తెలిపారు. ఇదే శిక్షణతో తమ పాఠశాల మంచి ఉత్తీర్ణతను సాధించి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తుందని హెచ్ఎం నజీర్ అహ్మద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూ సమస్యలను వెంటనే
# పరిష్కరించాలని సీఎంకు వినతి



**కొవ్వూరు మార్చి 12 సూర్య న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గంలోని పశివేదల, దొమ్మేరు, నందమూరు, వేములూరు గ్రామ రైతులు ఎదుర్కొంటున్న వక్ఫ్ బోర్డు %ద% ఈనామ్ 22ఏ భూ సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు కలిసినట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు మంగళవారం తెలిపారు రైతు భూ రక్షణ కోసం వినతిపత్రం, అధికారిక లేఖను అందజేసినట్లు తెలిపారు సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. రైతుల సంక్షేమమే ధ్యేయమన్నారు అని అన్నారు .

## అద్దంకి దయాకర్ కి
# ఎమ్మెల్సీ పదవి ప్రకటనపై హర్షం

**చర్ల మార్చి12 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాలమ హానాడు వ్యవస్థాపకులు డా అద్దంకి దయాకర్ ను ఎమ్మెల్సీ గా పేరు ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



తోటమల్ల వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మాలమ హానాడు వ్యవస్థాపకులు, సామా జిక ఉద్యమనేత, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించి, పార్టీ గెలుపు కోసం తన తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ సీట్లు కూడా త్యాగం చేసిన డాక్టర్ అద్దంకి దయాకర్ పేరును కాంగ్రెస్ పార్టీ అదీష్టానం యంయల్ సి గా పేరు ఖరారు చేయడం పట్ల చర్ల మండల కాంగ్రెస్ నాయకులు తోటమల్ల వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాటానికి నిరంతరం వివిధ రకాల వేదికలమీద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో గెలుపుకోసం నిరంతరం కృషి చేసిన అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వటం అనేది హర్షణీయమని ఆయన సంతోషం వ్యక్తం చేసారు.

## వాలంటీర్లను కొనసాగించాలని
# మార్చి 17న చలో విజయవాడ

**చంద్రబాబు హామీ 10వేలు చెల్లించాలని డిమాండ్**

**9 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి**

**కాకినాడ బ్యూరో మార్చి12 సూర్య న్యూస్ :** వాలంటీర్లు అందరిని కొనసాగించాలని ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు 10 వేలు వేతనం చెల్లించాలని 9



నెలలుగా బకాయి పెట్టిన వేతనాలు తక్షణం విడుదల చేయాలని కోరుతూ ఏపీ గ్రామ, వార్డు వాలంటీర్ల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో మార్చి 17వ తేదీన చలో విజయవాడ నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా కో కన్వీనర్ ఇనుకోటి వరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు వాలంటీర్లు అందరినీ కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పదివేలు వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా వాలంటీర్లకు న్యాయం చేయలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెబుతూ తప్పించుకుంటున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు లక్ష మంది మహిళలు పనిచేసే వాలంటీర్ల కడుపుకొట్టే ఉద్దేశం తనకులేదని చెప్తూనే వాలంటీర్లను కొనసాగించకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలకు వాలంటీర్ వ్యవస్థ ఉండాలని ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేసే ఉద్దేశం లేదు కాబట్టే వాలంటీర్లను కొనసాగించట్లేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయించుకునేందుకు వాలంటీర్లు అందరూ మార్చి 17వ తేదీన వేలాదిగా విజయవాడకు తరలివచ్చి డిమాండ్లు సాధించుకోవాలని తెలిపారు.

# సమన్వయ సమావేశం

**కాకినాడ బ్యూరో మార్చి 12 సూర్య న్యూస్** జనసేన పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, లారీ



యూనియన్ లీడర్స్ తో సమావేశం నిర్వహించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పిఠాపురం మండలం చిత్రాడ గ్రామం లో ది.14-03-2025 న జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు, యూనియన్ లీడర్లతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు వైద్య ఆరోగ్య విభాగం, రోడ్లు మరియు భవనములు విభాగం, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, విద్యుత్ శాఖ, నేషనల్ హైవే, లారీ అసోసియేషన్ మరియు ఆటో యూనియన్లు హాజరయ్యారు.ఈ జనసేన ఆవిర్భావ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేటట్టు శాఖల మధ్య సమన్వయం ఉండుటకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశమునకు అదనపు ఎస్పీ ఎ ఆర్ శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, డి ఎస్ పి ఎ ఆర్ హరి రావు, జిల్లా కార్యాలయాల్లో వివిధ భాగాల ఇన్స్పెక్టర్లు,లారీ యూనియన్ అసోసియేషన్, ఆటో యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే సాధ్యం పలువురు వక్తలు

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 12 సూర్య న్యూస్:** గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో కృషి చేసినప్పుడే బాల్యవివాహాలను అరికట్టవచ్చని రిసోర్స్ పర్సన్, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా బుధవారం చిల్లకల్లు ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన గ్రామస్థాయి అధికారుల శిక్షణా తరగతిలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో నినాదంతో దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ అంశాల సంక్లిష్ట మిశ్రమ వలనే నేటికీ బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి అధికారులు పేదరిక నిర్మూలన, లింగ అసమానతలు, సామాజిక నిబంధనలు, సాంస్కృతిక కట్టుబాట్లు పై దృష్టి సారించాలని, బాల్య వివాహాల అనర్ధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



బాలల హక్కులు రక్షణ చట్టాలపై అవగాహన కలగజేశారు.సీడీపీవో లక్ష్మీ భార్గవి మహిళా శిశు సంక్షేమశాఖ తరపున నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలపై అవగాహన కలగజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ రాజేశ్వరరావు మహిళా సంరక్షణ టోల్ ఫ్రీ నెంబర్లు షెల్టర్ హోమ్స్ పై అవగాహన కలగజేశారు.ఐకెపి ఏపిఎం వెంకటేశ్వర్లు ప్రభుత్వం మహిళ ఆర్థిక అభివృద్ధికి నిర్వహిస్తున్న పథకాలపై అవగాహన కలగజేశారు. సిడిపిఓ లక్ష్మీ భార్గవి అధ్యక్షత వహించగా ఏ సి డి పి ఓ నాగమణి, సూపర్వైజర్స్ శారద, రజిని జ్వాల, ఎన్జీవో వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల మహిళా సంరక్షణ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి ఆశా వర్కర్లు, గ్రామైక్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివలింగ విగ్రహ పునఃప్రతిష్ట

**హిందూపురం మార్చి12 సూర్య న్యూస్ :** స్థానిక మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం వేదమంత్రాల నడుమ శివలింగ



విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆశేష జన సందోహం నడుమ వేదమంత్రాలతో గణపతి పూజ. సుబ్రహ్మణ్య పూజ. కలశ పూజ. నవగ్రహ పూజ.మృత్యుంజయ హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి శుభలగ్నమందు శివలింగ విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం తిలకించి స్వామివారికి పూజలు గావించి తమ భక్తుని చాటుకున్నారు.భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పి ఆర్ ఆర్ సుబ్రహ్మణ్యం, సెక్రటరీ ఆంజనేయులు, ట్రెజరర్ ఎం ఎస్ ఎస్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్. నామ్ రవి,ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీలే బిల్డర్లు అయితే..!

**ఓ రిపోర్టరు జోన్8 ఏసీపీ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం..!**

**జాన్8 వేపకుంట టౌన్ ప్లానింగ్ అధికారులు సంపాదనలో పడ్డారా..?**

**గోపాలపట్నం/విశాఖపట్నం మార్చి 12సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్8,92వార్డు అజంతా పార్క్ ఆర్ఆర్ వెంకటాపురంలో సచివాలయం సంఖ్య 476 లో అనుమతులు లేని అదనపు



నిర్మాణం జరిగింది బిల్డింగ్ పర్మిషన్ న ంఖ్య:1086/3119/బి/జడ్8/విఏఎం/2023 నెంబర్ తో స్టిల్ జి ప్లస్ టు వ్యక్తిగత నివాస యోగ్యమైన అనుమతులు పొంది మరియొక అదనపు నిర్మాణాన్ని వేసి ఉన్నారు కాగా ఈ నిర్మాణానికి జీవీఎంసీ జోన్8 ఏసిపి రామలింగేశ్వర రావు పర్యవేక్షణలో జరుగుతుందని స్థానికులు వాదిస్తున్నారు ప్రజాశక్తికి సంబంధించిన రిపోర్టర్ ఈ నిర్మాణాన్ని చూసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్టు ప్రజలు తెలియపరుస్తున్నారు ఇప్పటికే ఈ నిర్మాణం జోలికి వెళ్లొద్దని ఏసీపీ,టీపీఓ,టిపిబిఓ ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తుంది సామాన్య ప్రజలు ఒక్క అడుగు డివియేషన్ చేస్తేనే విరుచుకుపడే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏకంగా అదనపు అంతస్థుల పైన అంతస్తులు అక్రమ నిర్మాణాలు అధికారుల పర్యవేక్షణ జరగడం బహు సౌజన్యంగా ఉంది అధికారులకు సంబంధించిన వారైతే, వీరి సొంత నిర్మాణాలు అయితే ఎటువంటి చర్యలు తీసుకోపోగా వీరికి దన్నుగా టౌన్ ప్లానింగ్ అధికారులందరూ కొమ్ము కాస్తారు ఈ నిర్మాణానికి ఏసీపిస్తాయి అధికారి నిలబడడం హాస్యాస్పదంగా ఉంది విరు నిజముగా బాధ్యతారహత్యంగా చట్ట విరుద్ధంగా వ్యవహరించడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది ఏసీపీ రామలింగేశ్వరరావు బరితెగించి మరి జోనైట్లో అక్రమ నిర్మాణాలకి పాల్పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు ఫిర్యాదులు వచ్చిన ఏ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోకుండా ఏసీపై క్రింది స్థాయి సిబ్బందికి హుకుం జారీ చేస్తున్నారు జీవీఎంసీ కమిషనర్ జోనెట్లో రామలింగేశ్వరరావు ప్రత్యేకమైన అనుమతులతో జరుగుతున్న అనాధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకొని సహకరిస్తున్న అధికారులపై శాఖా పరమని చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కమిషనర్ని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వం తీరుపై...
# వైసీపీ యువత పోరు

**కాకినాడ బ్యూరో మార్చి 12 సూర్య న్యూస్ :** ముందుగా కాకినాడ బాల త్రిపుర సుందరి ఆలయం వద్ద ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురవేసి





అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వం యువతకు మేలు చేస్తానని చెప్పి గద్దెనెక్కి 9 నెలలు దాటినా వారికోసం ఎటువంటి హామీలు అమలు చేయ కుండా అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైకాపా యువత పేరుతో పోరుకు దిగారు. బుధవారం కాకినాడ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రామలింగేశ్వరరావు (రాజా) మాట్లాడుతూ గత తొమ్మిది నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని దుయ్యబట్టారు. అలాగే విద్యార్థులకు ఇవ్వవలసిన అమ్మ ఒడి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి, డీఎస్సీ కానీ అమలు చేయలేదని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇటువంటి వాటిని ప్రశ్నించకుండా కొంతమంది ఆవిర్భావ సభలు పెట్టుకోవడం శోచయమని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తప్పా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన చర్యలు తీసుకోవడంలేదని రాజా దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే తమ అధినేత వైఎస్ జగన్ ఆదేశం మేరకు ప్రజలకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై తమ నిరసన వినిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం, ముద్రగడ పద్మనాభం, నాయకులు దవులూరి దొరబాబు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సుంకర శివప్రసన్న తదితరులు పాల్గొన్నారు. అక్కడ నుండి పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయమునకు బయలుదేరారు. అనంతరం అక్కడ తమ నిరసనను వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి వినతి పత్రం అందించారు.

## టీటీడీ వారిచే సబ్సిడీ రేట్లపై మైక్ సెట్ లు
# పంచలోహరాతి విగ్రహాలు పంపిణీ

**టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేష్**



**ధర్మవరం మార్చి 12 సూర్య న్యూస్** ధర్మవరం ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాలలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు సబ్సిడీ రేటు పై మైసెట్లు పంచలోహ రాతి విగ్రహాలు ఊరేగింపు గొడుగులు పంపిణీ చేయడం జరుగుతుందని ధర్మాచార్యులు నక్కల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పట్టణంలోని శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం కు, గీతా నగర్ బాటసత్యం దేవాలయమునకు మైక్ చెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నార్పల మండలం గొల్లపల్లి గ్రామంలో ఉండు అమ్మవారి దేవాలయానికి మైక్ సెట్ వితరణ చేయడం జరిగిందన్నారు. మన శ్రీ సత్య సాయి జిల్లాలో గ్రామాలు లేదా పట్టణాలలో గల దేవాలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు సబ్సిడీ రేటు పై మైక్ సెట్ లు, గొడుగులు, రాతి ,పంచలోహ విగ్రహాల కొరకు దరఖాస్తు చేసుకుంటే తెలిపిన తేదీలలో వాటిని పంపిణీ చేస్తామని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని గ్రామ, పట్టణాలలో ఉండు దేవాలయ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా వైయస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పులివెందుల మార్చి 12సూర్య న్యూస్:** పట్టణంలోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి. సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి లు పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం కేక్ కట్ చేసి వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి. సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజల మనోభావాలను పరగణలోకి తీసుకోకుండా నిరంకుశత్వ పాలను అందిస్తున్న అప్పటి కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసురుతూ ఒక దమ్మున్న నాయకుడు స్థాపించిన పార్టీ వైయస్సార్సీపి పార్టీ అని అన్నారు. పార్టీని స్థాపించిన ఆనతి కాలంలోనే ఆ పార్టీకి మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలను 18 మందిని రాజీనామా చేయించి 16 మందిని గెలిపించినటువంటి దమ్మున్న



నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర విభజన వల్ల 2014లో అధికారంలోకి రాకపోయినప్పటికీ 2019లో విజయదుందుది మోగించి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా 175 స్థానాలకు గాను 151 స్థానాలను గెలిచిన పార్టీ వైయస్సార్సీపి పార్టీ అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజల యొక్క క్షేమం సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఏకమై జగన్మోహన్ రెడ్డి పై దుష్ప్రచారం మొదలుపెట్టడమే కాకుండా వారిచ్చినటువంటి సాధ్యం కానీ హామీలను నమ్మి ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించారని అన్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో జగనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బహుశా రెండు సంవత్సరాల్లో జెమిలి ఎన్నికలు రాబోతున్నాయని అంటున్నారని జమిలి ఎన్నికలే కాదు అంతకుముందు ఏ స్థానిక సంస్థల ఎన్నికలు ఎదురైనా వైయస్సార్సీపీ పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయమని పేర్కొన్నారు. అనంతరం కడపలో జరుగుతున్న యువత పోరు కార్యక్రమానికి భారీ సంఖ్యలో వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వారు తరలి వెళ్లారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్
# రవీందర్ రెడ్డికి రిమాండ్

**జగ్గయ్యపేట మార్చి12 సూర్య న్యూస్** వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వ్రా రవీందర్ రెడ్డిని బుధవారం స్థానిక న్యాయస్థానంలో బుధవారం పోలీసులు హాజరు



పరిచారు.న్యాయమూర్తి రవిందర్ రెడ్డికి 14 రోజుల రిమాండ్ విధించారు. జగ్గయ్యపేట సబ్ జైలుకు తరలించారు.2024లో సోషల్ మీడియాలో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ,షర్మిలపై అసభ్యకర పదజాలంతో పోస్టులు పెట్టాడని జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన గోపి అనేవ్యక్తి ఫిర్యాదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి వ్రా రవీందర్ రెడ్డి తీసుకువచ్చిన పోలీసులు స్థానిక న్యాయస్థానంలో హాజరు పరిచారు.పిటి వారెంట్ పై రవీందర్ రెడ్డి ని కడప నుండి తెల్లవారుజామున జగ్గయ్యపేటకు సీఐ కార్యాలయానికి పోలీసులు తీసుక వచ్చారు.

### ప్రతి గిరిజనుడు భగవాన్ బిర్సా ముండా
# స్ఫూర్తిగా ఎదగాలి...

**ఓఎన్జిసి చీఫ్ జనరల్ మేనేజర్ మురుగేషన్**

**పోలవరం మార్చి 12 సూర్య న్యూస్:** ప్రతి గిరిజనుడు భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తితో ఎదగాలని ఓఎన్జిసి చీఫ్ జనరల్ మేనేజర్ మురుగేషన్ అన్నారు బుధవారం పోలవరం



మండలం చేగొండపల్లిలో ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఓఎన్జిసి సౌజన్యంతో గౌతమీ నేత్రాలయ వైద్య నిపుణులతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణకు ఓఎన్జిసి అందించిన సేవా సహకారాలు ఎనలేవని అన్నారు. గిరిజనులకు ఆద్యుడు పూజ్యుడు భగవాన్ బిర్సా ముండ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య, జనరల్ వైద్య శిబిరం నిర్వహణకు సహకారాలు అందించిన ఓఎన్జిసి అధికారులకు గౌతమి నేత్రాలయ వైద్య నిపుణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఓఎన్జిసి అధికారులు కు, వైద్య నిపుణులకు సాలువలు కప్పి సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా ఓఎన్జిసి మేనేజర్ పాల డ్రైవర్ మరియు చీఫ్ జియో పీజీ సీస్ట్ కె. ముత్తయ్య మాట్లాడుతూ సాటి వారికి సాయం చేయడం లో ఓఎన్జిసి సంస్థ ఎప్పుడు ముందుంటుంది అని ఉచిత నేత్ర వైద్య శిబిరం సాధారణ సమస్యల వైద్య శిబిరం నిర్వహణ ద్వారా పలువురి ఆరోగ్య సంరక్షణ కు సహాయపడటంలో ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు ప్రతి గిరిజనులు విద్యలో రాణించి మరింత మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు ఈ సందర్భంగా ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్ మాట్లాడుతూ సేవా శిబిరంలో సుమారు 500 మంది వైద్య సేవలు పొందారని వారిలో 200 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా పలువురు గిరిజనులు అభివృద్ధి గురించి మాట్లాడారు. చేగొండపల్లి గ్రామ సర్పంచ్ జారం సీతారామలక్ష్మి, గుంజవరం సర్పంచ్ కలుం బాపిరాజు, మాజీ వైస్ ఎంపీపీ చాపర్ల వెంకటచలం, టిడిపి నాయకురాలు కొవ్వాసి జగదీశ్వరి, చేగొండపల్లి నాయకులు కాటాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగావై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కౌతాళం మార్చి 12 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని బదినే హాలు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో భాగంగావై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 15 సంవత్సరాల అయినా సందర్భంగా మన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ,మరియు మన ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి ఆదేశం మేరకు, బి.ఆర్.వీరభద్ర గౌడ వై.ఎస్.ఆర్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు బి.ఏ.కార్తిక్ దత్త గౌడ ,సర్పంచ్ బి.జే.ప్రసన్న గౌడ గ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ప్రతి వై.ఎస్.ఆర్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలుకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఎదురైన ముందుండి మన ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి సహకారంతో పరిష్కారం చేస్తామని వీరభద్ర గౌడ హామీ ఇచ్చారు. కార్తిక్ గౌడ కూడ మాట్లాడుతూ పార్టీలో ప్రతి ఒక్కరికి నాన్న అత్రి తనయ గౌడ ఆశయం మేరకు అండగా ఉంటూ పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టీ.సి సభ్యులు ఉమాకాంత రెడ్డి,మూదుక రెడ్డి,శివప్ప స్వామి,వాల్మీకి లక్ష్మి కాంత,నగేష్,మల్లికార్జున, గ్రామ పెద్దలు,ప్రజలు,అభిమానులు, కార్యకర్తలు,అత్రి గౌడ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించడం జరిగింది.

## క్రీస్తు జ్యోతి పాఠశాలలో బాలల నృత్య వార్షికోత్సవం

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

**అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు: కరస్పాండెంట్ సిధిన్ సామువెల్**







**మహానంది మార్చి 12 సూర్య న్యూస్** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా కష్టపడి చదువుతూ, తల్లితండ్రుల కలలను సాకారం చేయాలనీ పాఠశాల కరస్పాండెంట్ సిధిన్ సామువెల్ అన్నారు. బుధవారం మహానంది మండల గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. తోటి విద్యార్థుల కేరింతల నడుమ, వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన గిరి పుత్రుడు

## ఘనంగా సన్మానించిన నేతాజీ వాకర్స్

**మణుగూరు మార్చి 12 సూర్య న్యూస్:** జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలో గిరి పుత్రుడు కాస్య పతకం గెలుచుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం, మారాయిగూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ కనబరుస్తున్నాడు. ఈ నెల 4 నుండి 9 వరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎమ్ఏఎఫ్ఐ) ఆధ్వర్యంలో కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరులో 100 మీటర్ల రన్నింగ్ విభాగంలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుపొందాడు. ఈ నెల 6న బెంగుళూరులో జరిగే ఏసియా జాతీయ అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నేతాజీ వాకర్స్ టీమ్ దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి మణుగూరు లోని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ లోని ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, రావులపల్లి రామూర్తి సారధ్యంలో నగదు సాయం అందించి గెలుపొందాలని ప్రోత్సాహం అందించారు. అదే ప్రోత్సాహంతో సాధించిన కాస్య పతకంతో మణుగూరు నేతాజీ వాకర్స్ ను కలిశారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షో రూమ్



అధినేత ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామమూర్తి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అథ్లెటిక్ క్రీడాకారుడు అపక సతీష్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో బుధవారం ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అపక సతీష్ మన ప్రాంతం నుండి జాతీయ స్థాయి పోటీలో పాల్గొని వేలాది మందిలో మూడవ స్థానంలో కాంస్య పతకం గెలవడం చాలా గర్వంగా ఉందని, ఇటువంటి పేద యువకులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యతని అన్నారు. భవిష్యత్ లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు సెలక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని, అక్కడ కూడా పాల్గొని మరిన్ని పథకాలు సాధించి మన ప్రాంతానికి, దేశానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అపక సతీష్ కి నేతాజీ వాకర్స్ టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు సామ శ్రీనివాసరెడ్డి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరావు, శంకర్ రెడ్డి, వాగబోయిన నాగేశ్వరరావు, శంకర్, వంగా సంతోష్, కాంపాటి ప్రసాద్, కొరిమిల్ల శ్రీనివాస్, కనుకు రమేష్, ఆర్,సుమన్, రామిరెడ్డి, అలవాల రాంబాబు, అమర కిరణ్, కాంట్రాక్టర్ రామకృష్ణ, బాబురావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం

**గోరంట్ల మార్చి 12 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు



పద్మావతి అధ్యక్షతన రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట - ఏపి)రాష్ట్ర అదరపు ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయునుల ప్రతిభా సేవలు పిల్లలతో ఆత్మీయత, అభిమానం, ప్రేమ గురించి కొనియాడారు, అలాగే మరికొందరు మహిళలు సమాజ నిర్మాణం లో మహిళా పాత్ర స్త్రీలు ఉన్నత శిఖరాన్ని ఎదగడాన్ని విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు, అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అయిషా , పాఠశాల ఉపాధ్యాయులు ఫర్ జాన పర్వీన్,ప్రతిభ భారతి, రూబీనా, సుగుణమ్మ ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు గుల్నాజ్ లను ఘనంగా సత్కరించారు, ఈ కార్య క్రమంలో ఉర్దూ హై స్కూల్ ఉపాధ్యాయులు, రూట జిల్లా సంయుక్త అధ్యక్షులు మసివుల్లా, నబిరసూల్, ఆరిఫ్అలి, అల్లాబకష్, షాహిద్,పిడి.రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాను ఇస్లాం సాంప్రదాయ ప్రకారం
## సత్కరించిన ప్రముఖ వ్యాపారవేత్త ఎండి మహమూద్

**విజయవాడ మార్చి 12 సూర్య న్యూస్** పాతబస్తీ వాస్తవ్యుడు ప్రముఖ వ్యాపారవేత్త ఎండి మహమూద్ రాష్ట్ర డిజిపి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాను



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మర్యాదపూర్వక ఇస్లాం సాంప్రదాయ ప్రకారం రాష్ట్ర డిజిపిను టోపీ, మత గురువులు ధరించే చౌకం మరియు జగత్ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త మీద సర్వ మానవ కోసం అవతరించిన పవిత్ర ఖురాన్ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్ లో ముద్రించబడిన ఖురాన్ ను రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా కు అందజేసిన ఎండి మహమూద్ అదేవిధంగా ఎండి మహమూద్ గత దశాబ్ద కాలంగా రాష్ట్రస్థాయి ముఖ్య అధికారులకు పవిత్ర రంజాన్ మాసంలో ఈ విధంగా సత్కరించడం ఆనవాయితీగా వస్తుంది అదేవిధంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాను సత్కరించడం జరిగినది. పవిత్ర రంజాన్ మాసంలో సర్వ మానవ వాళి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎండి మహమూద్ ఆ భగవంతుని సన్నిధిలో కోరుకుంటున్నారు అని పేర్కొన్నారు.

## ఈనెల 16న మాజీ సైనికుల మెగా ర్యాలీ

**ప్రొద్దుటూరు మార్చి 12 సూర్య న్యూస్:** కడప జిల్లాకు సంబంధించి మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 16న కడపలోమెగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు



డివిజన్ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆర్థిక,పెన్షన్, వైద్య పరిపాలన, భూ సమస్యలను కడపలోని జిల్లా పరిషత్ హాల్ నందు జిల్లా పరిపాలన ఫిర్యాదుల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రొద్దుటూరు పాత బస్టాండ్ నుంచి 16వ తేదీ ఉదయం 6.30 గంటల నుంచి బస్సు ఏర్పాటు చేస్తామని సైనికులు,మాజీ సైనికులు ,వీర నారీమణులు,వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని వారు కోరారు.

## మెరుగైన వైద్య సేవలకు కృషి చేస్తాం

**రాయదుర్గం మర్చి 12 సూర్య న్యూస్** శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి సలహా మండలి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు నేడు రాయదుర్గం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులమైన మేము ఈరోజు ఉదయం 11 గంలకు ఆస్పత్రి ని సందర్శించి మెడికల్ సూపరింటెండెంట్ డా. మెర్సి జానసుధ, మరియు %ూా.ా% భాష, సీనియర్ అసిస్టెంట్ అనిల్



, నర్సింగ్ సూపరింటెండెంట్ %ూా.ఎ% . రమణమ్మ మరియు డయాలసిస్ వార్డు మేనేజర్ తో ఆస్పత్రిలో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించారు.రాయదుర్గం ఆస్పత్రి లో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం గా ప్రతి రోగి సౌకర్యవంతమైన వాతావరణంలో ఆరోగ్యసేవలు పొందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు ఆరోగ్య శాఖా మాత్యులు సత్య కుమార్ యాదవ్ స్ఫూర్తితో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆశయంతో ఆస్పత్రిలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారనికి ఒక రోడ్ మ్యాప్ తయారు చేసుకుని దశల వారీగా వాటిని నెరవేర్చుతామని రాయదుర్గం ఆస్పత్రి ని జిల్లా స్థాయిలో నిలబెట్టడానికి అవసరమైతే వివిధ దాతలు, సేవా భావం కల్గిన వ్యక్తులతో చర్చించి ముందుకు వెళతామని మాకు ఈ బృహత్తర బాధ్యత అప్పగించిన శ్రీ కాలవ శీనన్న కు ధన్యవాదాలు తెలుపుతూ,పోగునూలు కళ్యాణ్ చక్రవర్తి,కొండాపురం,శ్రీనివాసులు,జయంతి సురేష్,సంపత్ కుమారి తో పాటు ఆస్పత్రి అభివృద్ధి సలహా మండలిసభ్యులు,పాల్గొన్నారు.

### జలవనరుల శాఖ ఇంజనీర్లపై గత వై.సి.పి. ప్రభుత్వం అక్రమంగా పెట్టిన
## కేసులను ఉపసంహరించటం హర్షణీయం

**సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ**

**విజయవాడ మార్చి 12 సూర్య న్యూస్** 2014-2019 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని రకాల అనుమతులు తీసుకుని నీరు-చెట్టు కార్యక్రమంలో చేసిన పనులకు



సంబంధించి వై.సి.పి. ప్రభుత్వం 2019-2024 లో జల వనరుల శాఖకు సంబంధించిన 386 మంది జలవనరుల శాఖలో వివిధ హోదాల్లో వున్న ఇంజనీర్లపై పెట్టిన అక్రమ కేసులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.100 ను జారీచేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు హర్షణీయమని రాష్ట్ర టి.డి.పి. నీరు-చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పేర్కొన్నారు. ఇదే విషయమై ఈరోజు ఉదయం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి పూర్తి వివరాలతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014-2019 లో నీరు-చెట్టు క్రింద అన్ని రకాల అనుమతులు తీసుకుని రు.2036 కోట్లతో 32,040 పనులను నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు చేయటం జరిగిందని దీనిమీద 2019 లో అధికారంలోకి వచ్చిన వై.సి.పి. ప్రభుత్వం నీరు-చెట్టు బిల్లులను పెండింగ్ లో పెట్టటమే కాకుండా రకరకాల మెమోలు, విజిలెన్స్ విచారణలు వేసి రాష్ట్రంలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో పనిచేసిన వివిధ హోదాల్లో వున్న 386 మంది జల వనరుల శాఖ ఇంజనీర్ల మీద విజిలెన్స్ కేసులు పెట్టటం జరిగిందని దీని మీద పూర్తి విచారణ చేసిన ఎన్.డి.ఎ. ప్రభుత్వం వాస్తవాలను గ్రహించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ-దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డా? నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఈ 386 మంది జల వనరుల శాఖ ఇంజనీర్లపై వున్న అక్రమ కేసులను ఉపసంహరిస్తూ నేడు జి.ఓ. జారీచేయటం హర్షణీయమని, దీనివల్ల జలవనరుల శాఖ ఇంజనీర్లకు పూర్తి న్యాయం జరిగిందని “ఆళ్ళ”పేర్కొన్నారు.

# చూడి నుంచి కరని వరకు రోడ్డు వెయ్యాలి:సిపిఎం డిమాండ్

**కౌతాళం మార్చి 12 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని చూడి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మండల నాయకులు ఉల్లిగయ్య ,రామాంజనేయులు చూడి గ్రామంలో వీధి, వీధులు తిరుగుతూ ప్రజలను కలుస్తూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం అయినది. గ్రామంలో చాలాచోట్ల డ్రైనేజీ సమస్య, సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా చూడి నుంచి కరిని వరకు రోడ్డు సమస్య చాలా ఇబ్బందికరంగా ఉన్నది గతంలో ఈరోడ్డే ప్రధాన రోడ్డుగా ఉండేది మండలంలో సగం గ్రామాలు ఈ రోడ్డుమీద కోసిగి ,మంత్రాలయం,ఎమ్మిగనూరు ,కర్నూలు వరకు వెళ్లేవారు ,కాలానుగుణంగా ఉరుకుంద దగ్గర ఒక రోడ్డు, హాల్విరోడ్డు ఏర్పడడం వల్ల ఈ రోడ్డు బీడు పడినది. చూడి




వాళ్లకు కోసిగి కి వెళ్లాలంటే 20 కిలోమీటర్లు దూరం వెళ్లి కోసిగి వెళ్లాలి , చూడి నుంచే అయితే కోసిగికి 10 కిలోమీటర్లు దూరం కనుక ఈ రోడ్డు వేస్తే ప్రజలకు, వ్యాపారస్తులకు, మరియు రైతులకు , అందరికీ అనుకూలంగా ఉంటుందని ఈ రోడ్డు వెంటనే కూటమి ప్రభుత్వం నాయకులు జోక్యం చేసుకొని రోడ్డు వేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.ఈ ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న నాయకులు రామాంజనేయులు ,ఉలిగయ్య ,బసవరాజు ,ప్రకాష్, వీరేష్ ,గుండప్ప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## పశ్చిమలోని ఘనంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ
# 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వేడుకలలో పాల్గొని జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసిన మాజీ మంత్రి, పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి**

**విజయవాడ మార్చి 12 సూర్య న్యూస్** స్థానిక బ్రాహ్మణ వీధిలోగల విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసిపి కార్యాలయం వద్ద వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ





దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా దివంగత ముఖ్యమంత్రి మహానేత డా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మొహన్ రెడ్డి చేత స్థాపించబడి 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నేడు పశ్చిమలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జగన్ మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాల పరిపాలనలోనే పేద ప్రజలకు మంచి జరిగే విధంగా కోవిడ్ కష్ట కాలంలో కూడా అన్ని పథకాలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి ని కొనియాడారు. ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని తాపత్రయపడ్డారని , ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఆలోచించారని, ప్రతి ఒక్కరికి వైద్యం ఉచితంగా చూపించాలని ఆచారించడం గాని ఇవ్వన్నీ చేసిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ది, వైయస్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదని తెలియజేసారు. 2024 లో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడానికి ఎక్కడ చొరవ చూపే పరిస్థితి లేదని ఏదైతే గతంలో జగన్ మోహన్ రెడ్డి అమ్మఒడి అని ప్రతి గడప లో ఒక్క విద్యార్థికి 15వేల రూపాయలను అందించారని నేడు కూటమి ప్రభుత్వం అమ్మఒడి కూడా ఆపేసిన పరిస్థితి చూస్తున్నాం అన్నారు. రైతులందరికీ రైతు భరోసా పేరు 13 వేల రూపాయలను జగన్ మోహన్ రెడ్డి ఇచ్చేవారని చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే 20 వేలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన తరువాత ఆ 13వేల రూపాయలను కూడా ఎగొట్టిన పరిస్థితి చూసాం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా రూపుదిద్దుకున్నాయంటే అది వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన విధానం వల్లే అన్ని తెలియజేసారు. ప్రజలందరూ మొన్న పొరపాటు జరిగింది మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయాలనీ కోరుకుంటున్నారని తెలిపారు. పార్టీ స్థాపించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు జగన్ మోహన్ రెడ్డి అనేక కష్టాలను ఎదురుకొన్నారన్నారు. నాడు సోనియాగాంధీని సైతం ఎదిరించి తప్పుడు కేసులతో 16 నెలలు జైలులో ఉన్న ఎక్కడ కూడా బాధపడకుండా బయటకొచ్చి పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చారని 2019 నుంచి 2024 వరకు చక్కటి పరిపాలన అందించారని రానున్న ఎన్నికలలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ ని మరింత బలోపేతం చేసి జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గ గుడి మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఏపీ ఐడీసీ మాజీ చైర్మన్, 34వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశీల , జైన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మనోజ్ కొఠారి, పశ్చిమ కార్పొరేటర్లు షేక్ రెహమాతున్నీసా, యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎండీ ఇర్ఫాన్, పడిగపాటి చైతన్య రెడ్డి, బాపతి కోటి రెడ్డి, గోదావరి గంగ బాబు, శిరంశెట్టి పూర్ణ, యలకల చలపతిరావు, ఇంచార్జ్ లు తంగెళ్ల రామచంద్రరావు, బంక విజయ, రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్, బొందిలి నరేంద్ర సింగ్ రాష్ట్ర నాయకులు షేక్ హయత్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పార్టీ మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్షన్ 22 ఏ1 భూముల పరిష్కారంపై
# ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 12 సూర్య న్యూస్ :** సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారం పై స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారానికి



అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములు నిషేధిత జాబితాలో నుండి తొలగింపుపై జిల్లాస్థాయి స్క్రూటినీ కమిటీ సమావేశం జరిగింది. నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డోన్ ఆర్డీఓ నరసింహులు సంబంధిత మండల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారం పై వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములను నిషేధిత జాబితాలో తొలగించేందుకు 24 దరఖాస్తులను స్వీకరించారని ఇందుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వాళ్లందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న చుక్కల భూములు, సెక్షన్ 22 ఏ1 భూములను పరిశీలించి అర్హతను బట్టి నిషేధిత జాబితాలో నుండి డీనోటిఫై చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు మండల తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతలపూడి మార్చి 12 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు చింతలపూడిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చింతలపూడి నియోజకవర్గ



ఇన్చార్జ్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు మారుతీనగర్ లో గల డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు బొడ్డు వెంకేశ్వరరావు,టౌన్ ప్రెసిడెంట్ కొప్పుల నాగు,ఎంపీపీ రాంబాబు నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మిరియాల దిలీప్,నిమ్మగడ్డ దుర్గారావు,ఏలీయ ,వెంప కృష్ణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జిల్లాలో యువత పోరు ఘనవిజయం

**యువత, విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లిన నెల్లూరు నగరం..ర్యాలీలో ఉత్సాహంగా, కేరింతలతో కదంతొక్కిన జనం**

**చరిత్రలో ఎన్నడూ, కనివిని ఎరుగని రీతిలో హాజరైన అశేష జనవాహిని**

**నెల్లూరు మార్చి 12 సూర్య న్యూస్** రాష్ట్ర వైసీపీ మాజీ సీఎం జగన్ మోహన్ పిలుపు మేరకు, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "యువత పోరు" నిరసన కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చి, భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని, విజయవంతం చేశారు. నియోజ కవర్గాల ఇన్చార్జీలు శాసనమండలి సభ్యులు, యువత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదం డ్రులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా తరలివచ్చి తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలు అయితే ఇంతటి వ్యతిరేకత రాష్ట్రవ్యాప్తంగా చూడ్డాం ఇదే సంచలమని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు... అనంతరం నెల్లూరులోని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన అనంతరం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అధికారంలో రావటానికి కల్లబొల్లి మాటలు చెబుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం చెల్లిస్తామంటూ చెప్పి ఇప్పటికీ 10 నెలలు గడుస్తున్న విద్యార్థులకు రీయంబర్స్మెంట్ విద్యార్థులకు







రావాల్సిన బకాయిలు చెల్లించలేదని విద్యార్థులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. ఇప్పటికే త్రైమాసికంగా విద్యార్థులు తమ చదువులు పూర్తిచేసుకుని మరో త్రైమాసిముల అడుగుపెడుతున్న సందర్భంలో వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇంకా చెల్లించకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళనలతో పాటు కళాశాల యాజమాన్యం వారికి రావాల్సిన సర్టిఫికెట్లను ఇచ్చే పరిస్థితి ఉందో లేదో అంటూ పలువురు అనుమానం వ్యక్తం చేశారు. అయితే దీనిపైన కూటమి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొని విద్యార్థులకు ఎటువంటి ఆటకం లేకుండా తమ ఉన్నత చదువులకు చదువుకునేందుకు వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.. యువత విద్యార్థి తల్లిదండ్రులు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసిన ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మార్చి 13న హైదరాబాదులో జరుగు
# ధర్నాను జయప్రదం చేయండి

**మహబూబాబాద్ మార్చి 12 సూర్య న్యూస్:** కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చినహామీలను అమలుచేయకుండా రైతు వ్యతిరేక .కార్పొరేట్ కు



అనుకూల మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకున్నట్లుగా ప్రకటించి మరోసారి దొడ్డిదారిన నూతన జాతీయ మార్కెటింగ్ వ్యవసాయ విధానం పేరుతో రైతాంగానికి వ్యవసాయాన్ని దూరం చేసే విధానాలను తీవ్రతరం చేస్తూ. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు. బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టే విధానాలను కొనసాగిస్తుందని ఈ విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్ట నష్టాలను ఎదుర్కొంటు తీవ్రంగా నష్టపోతున్నారని అఖిల భారత రైతు- కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. రాష్ట్ర. కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు -కార్మిక- ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తు ఢిల్లీ సరిహద్దుల్లో సంవత్సరం పైగా రైతాంగ పోరాటాన్ని నిర్వహించిన ఫలితంగా మోడీ సర్కార్ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఒక సంవత్సరం కాలంలో రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగింది. నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా రైతాంగ. కార్మిక ప్రజా ఉద్యమాలను అణిచివేయుటకు కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తుందని వారన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న 4 లేబర్ కోడ్స్ వల్ల కనీస వేతనం- ఉద్యోగ భద్రత-సామాజిక భద్రత-ఎనిమిది గంటల పని దినం- ట్రేడ్ యూనియన్ హక్కుల వంటి హామీలను రద్దు చేస్తున్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయి. రైతాంగం అన్ని పంటలకు మద్దతుధర కల్పిస్తూవ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా జోడించి చట్టం చేయాలని రైతులకు రుణ విముక్తి చట్టం చేయాలని. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నారు. వీటి అమలు కోరుతూ. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న.రైతు.కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ హైదరాబాదులో ఇందిర పార్క్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని రైతాంగాన్ని. కార్మిక వర్గాన్ని కోరుతున్నామని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కోరారు.

## ఈ నెల 15న అగ్రిగోల్డ్ బాధితులకు అండగా
# నిరసన కార్యక్రమం

**ఉదయగిరి మార్చి 12 సూర్య న్యూస్ :** ఈనెల 15వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం కనియంపాడు గ్రామ



రెవెన్యూ విలేజి నందు ఉన్న జామాయిల్ మరియు ఎర్రచందనం వంటి విలువైన కలపను అక్రమంగా నరికివేతకు గురి అయిన క్రమంలో అగ్రిగోల్డ్ భూములను సందర్శించునున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు బాసటగా, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుచున్న నిరసన కార్యక్రమములో ఎనిమిది మండలాల్లోని జెడ్పీటీసీలు, ఎంపీపీ లు, ఎంపీటీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని పై కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పత్రికా సమావేశం నిర్వహించబడునని తెలిపారు.

## హెూలీస్టిక్ హాస్పటల్ నందు ఎన్.టి.ఆర్ ఆరోగ్యశ్రీ,
# హెచ్ ఎస్ సేవలు ఓపి, సర్జరీలు ఉచితం

**ప్రొద్దుటూరు మార్చి 12 సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని గాంధీరోడ్డు లో శ్రీ శ్రీ హెూలీస్టిక్ హాస్పటల్ నందు పలు రకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీ మరియు ఈ హెచ్ ఎస్ సేవలు అందుబాటులో ఉండును. శ్రీ శ్రీ హెూలీ స్టిక్ హాస్పటల్ ప్రొద్దుటూరు నందు గుండె సంబంధిత సమస్యలకు, ఎముకల సంబంధిత సమస్యలకు, యాక్సిడెంట్ కేసులకు, తల నరముల సంబంధిత సమస్యలకు, ఎన్.టి.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఓపి ఉచితంగా చూసి




అవసరమైన వారికి సర్జరీలు ఉచితంగా చేస్తామని సిబ్బంది పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండలంలో మొట్టమొదటిసారిగా కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సర్జరీ, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, పాలీటామా, గైనకాలజీ, పీడియాటిక్స్, క్రిటికల్ కేర్ సంబంధిత సమస్యలన్నిటికీ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఈ ఒక్క హాస్పటల్లో ఇన్ని ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని శ్రీ శ్రీ హెూలీ స్టిక్ హాస్పటల్ సీఈఓ శరత్ ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ తెలియజేస్తూ ప్రొద్దుటూరు చుట్టుపక్కల ఉన్న జమ్మలమడుగు మైదుకూరు, ఎర్రగుంట్ల, ముద్దనూరు, దువ్వూరు లాంటి అన్ని మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ కార్డు లేని వారి కోసం ప్రత్యేకమైన కార్డియాక్ హెల్త్ ప్యాకేజ్ మరియు డయాబెటిక్ హెల్త్ ప్యాకేజ్నీ ప్రారంభించారు దీనిలో దాదాపు 3700 విలువగల టెస్టులను కేవలం 499 రూపాయలకు డయాబెటిక్ ప్యాకేజీని అందించడం జరిగింది మరియు 4000 రూపాయల విలువ గల కార్డియాక్ హెల్త్ ప్యాకేజీని కేవలం 999 రూపాయలతో ప్రారంభించారు. కావున 40 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఈ ప్యాకేజీల ను సద్వినియోగ పరుచుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని ప్రముఖ జనరల్ మెడిసిన్ డాక్టర్. మరియు అసిస్ట్ జనరల్ మేనేజర్ నరసింహారావు తెలిపారు. ఇలాంటి ప్యాకేజీలను మనం ఆరోగ్యంగా ఉన్నా కూడా సంవత్సరంకు ఒక్కసారి అయినా హెల్త్ చెకప్స్ చేయించుకోవడం వలన ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చును అని అభిప్రాయపడ్డారు.

## పి4 సర్వేను 18 వ తేదీ లోపు
# పూర్తిచేయండి : ఏ.ఏస్. ఓ జోడాల

**తాళ్ళపూడి మార్చి 12 సూర్య న్యూస్ :** ప్రజలు,ప్రభుత్వం,ప్రైవేటు భాగస్వామ్య సర్వే జరిగే తీరును పరిశీలించుట జరిగినది అని ఏ.ఏస్. ఓ జోడాల వెంకట్ అన్నారు కలెక్టర్ ప్రశాంతి



ఆదేశాల మేరకు సర్వే సత్వరం చేయాలి అనే ఉద్దేశ్యంతో వివిధ గ్రామాలలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు ప్రజలందరూ పేద వారిలో పేద వారిని గుర్తించుటకు జరిగే సర్వే లో ప్రజలందరూ తమ సమాచారమును అందించి వారికి సరైన సంక్షేమ పథకాల అమలుకు కృషి చేయాలి అని కోరుతూ అధిక ఆదాయ వర్గాల వారు దిగువ స్థాయిలో ఉన్న వారికి మీ వంతు సహాయ సహకారములు అందించుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేయాలని కోరారు ప్రక్కిలంక గ్రామం లో కొన్ని కుటుంబాల ఇంటికి వెళ్లి వారి సమాచారమును ఆప్ లో చేశాం అని, సచివాలయం లోని సిబ్బంది మొత్తం సర్వే లో పాల్గొని ఈ నెల 18 వ తేదీ లోపు పూర్తి చేయాలి అని జోడాల అన్నారు వారి వెంట సంక్షేమ సహాయకులు కవిత అన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి కి పట్టు వస్త్రాలను సమర్పించిన ముక్కులు

**సర్పంచ్ జయవర్ధన్ ఎంపీటీసీ యర్రం శెట్టి శ్రీనివాసరావు**

**ఈనెల 12,13తేదీలలో అమ్మవారి జాతర మహెూత్సవం...ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆలయ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట రామ్మోహన్ రావు**

**కృష్ణా /బ్యూరో గూడూరు మార్చి 12 సూర్య న్యూస్:** కోరిన కోర్కెలు తీర్చే అమ్మ శ్రీ మహంకాళి అమ్మవారి జాతర మహెూత్సవాలను పురస్కరించుకొని బుధవారం ముక్కో లు సర్పంచ్ జయ వర్ధన్ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్, యర్రంశెట్టి శ్రీనివాసరావు దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడంతోపాటు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నారు అమ్మవారి జాతర మహెూత్సవం ఈ నెల 12మరియు 13, తేదీలలో నిర్వహించనుండడంతో ఈ జాతర మహెూత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానుండడంతో ఆలయ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట రామ్మోహన్ రావు పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేయడంలో నిమగ్నమయ్యారు భక్తులకు వేసవికాలం ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులను





ఎదుర్కోకుండా త్రాగునీటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకునే విధముగా క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నారు జాతర మహెూత్సవాన్ని పురస్కరించుకుని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయ అధికారులకు భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సమ్మెట అమ్మాజీ నాగ మురళి, వెంకటలక్ష్మి, రామ చంద్రశేఖర్, దేవి వెంకటేశ్వరరావు, సూర్య, మణికంత, రామ్మోహన్రావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### నగర పంచాయతీలో ఉన్న చెరువుల విస్తీర్ణం

# సర్వే చేయించాలి

**చింతలపూడి మార్చి 12 సూర్య న్యూస్ :** చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువుల విస్తీర్ణం సర్వే చేయించి సరిహద్దు లను గుర్తించి ఆక్రమణ లను తొలగింపునకు



చర్యలు గైకొనాలి సిపిఐ చింతలపూడి పట్టణ కమిటీ డిమాండ్. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో 21, చెరువులు ఉన్నాయని అవి చింతలపూడి పెద్ద చెరువు,మొహిద్దిన్ కుంట, మాదిగ చెరువు, పేరంరాజు కుంట,మాదాపుకుంట, రాళ్ల కుంట, బోయగూడం పెద్ద చెరువు,వేగి లింగేశ్వర స్వామి చెరువు,కోమటికుంట, విభూది కుంట, రంగన్న కుంట, సింగరాజు కుంట, రావులకుంట, కృష్ణ రాయుడు కుంట, రామికుంట తాడిబంధం చెరువు, కోపులకుంట కముజుల బంధం చెరువు, కొత్తచెరువు, ఈడిగాడి చెరువు అయ్యగారు కుంట, వీటిలో మూడు కుంటలు పూర్తిగా మాయమయ్యాయని చింతలపూడి పెద్ద చెరువు, బోయ గూడెం పెద్ద చెరువు, వేగే లింగేశ్వర స్వామి చెరువు, మొహిద్దిన్ కుంట ఆక్రమించబడి బిల్డింగులు కట్టబడ్డాయని, ఇంకా భవన నిర్మాణాలు జరుగుతున్నాయని మిగిలిన చెరువులు సైతం ఆక్రమించబడి సాగుభూములుగా మారుతున్నాయని, ఆర్ఎస్ఆర్ ప్రకారం 21 చెరువుల విస్తీర్ణం సర్వే చేయించి సరిహద్దులను గుర్తించి ఆక్రమాల తొలగింపునకు చర్యలు తీసుకోగలరని, చింతలపూడి కమిషనర్ పీ. పావని కి చింతలపూడి భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీ వినతి పత్రాన్ని అందించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ చెరువులు కుంటల సంరక్షణ వలన చెరువులు కుంటలలో నీరు నిల్వ ఉండడంతో పాటు భూగర్భ జల ప్రమాణాలు పడిపోకుండా ఉంటాయని, వేసవి పశుపక్షాదులకు త్రాగునీరు లభిస్తుందని, అంతేగాక వరద నష్టాలు రావని, భూతాపం వడగడు పుల నుండి ప్రజలు సేద తీరుతారని పర్యావరణ ప్రాముఖ్యత దృష్ట్యా భవిష్యత్ తరాల కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు చెరువులు కుంటలు సంరక్షణ ఎంతైనా ఉందని అందువలన చెరువులు కుంటల సంరక్షణకు చర్యలు గైకొనాలని అట్లా గైకొనని పక్షంలో సిపిఐ ప్రత్యక్ష ఆందోళనలకు కూడా సిద్ధమవుతుందని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ మండల కమిటీ సభ్యులు దొంత కృష్ణ,పట్టణ నాయకులు ఎస్కే కాలేషా, తాడిగడప మాణిక్యాలరావు, మోర్తా లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**టీడీపీ ఇంచార్జ్ రాఘువేంద్ర రెడ్డి**

**మంత్రాలయం మార్చి 12 సూర్య న్యూస్** ఒకేసారి 28 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల రూపలో 17,22,920 రూపాయల పంపిణి చేసిన టీడీపీ ఇంచార్జ్





రాఘవేంద్ర రెడ్డి రాష్ట్ర చరిత్ర లోనే ఒకే ఒక్క మన మంత్రాలయం నియోజకవర్గానికి 28 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత 17,22,920/- రూపాయల విలువగల చెక్కులను పంపిణీ సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘ వేంద్ర రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం స్థానిక ఇంచార్జ్ కార్యాల యలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి నాయకులు నరవ రమాకాంత్ రెడ్డి , చూడి ఉలిగయ్య ,ఎన్. రఘునాథ్ రెడ్డి , ఎన్. రామకృష్ణ రెడ్డి ,పల్లెపాడు రామిరెడ్డి , బసలదొడ్డి ఈరన్న , టిప్పు సుల్తాన్ , జ్ఞానేష్ ,అడివప్ప గౌడ్ , వెంకటపతి రాజు ,చింతలగేని నర్సి రెడ్డి ,కురువ మల్లికార్జున, కుంబులూరు క్యాంపు పెద్దన్న, నల్లమల విజయ్,రాజానందన్, మరియు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సమస్యల పరిష్కారానికై మరో పోరాటానికి

# మున్సిపల్ కార్మికులు సంసిద్ధం

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున**

**రాయదుర్గం మార్చి12 సూర్య న్యూస్** రాయదుర్గం పురపాలక సంఘంలో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి స్థానిక సమస్యలపై పోరాటాలను కొనసాగించడానికి కార్మికులు సంసిద్ధం



అవుతున్నారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికా ర్జున తెలిపారు. బుధవారం స్థానిక పారిశుధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి స్థానిక సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఇ కి అందజేశారు. ఈ సందర్భంగా బి మల్లికార్జున మాట్లాడుతూ రాయదుర్గం పురపాలక సంఘంలో అనేక సంవత్సరాలుగా అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని, అందుకోసమే మరో పోరాటానికి సంసిద్ధం కావలసిన అవసరం ఏర్పడిందని తెలియజేశారు. ప్రధానంగా మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వడంలో దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడం లేదని, అదేవిధంగా రాయదుర్గం పట్టణ విస్తరణ కు అనుగుణంగా, పారశుద్ధ్యని మెరుగు పరచడం కోసం అదనంగా కార్మికులను తీసుకోవాలని అనేక సంవత్సరాల నుండి అడుగుతున్న నేటికీ ఒక కార్మికులను కూడా తీసుకున్నటువంటి పాపాన పోలేదని తెలిపారు. కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వల్ల ప్రస్తుతం ఉన్న కార్మికుల పై పని భారం అధికమైందని, దీనివల్ల కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారని, లక్షల రూపాయలు ఖర్చు చేసి వారి ఆరోగ్యాన్ని బాగు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా కనీసం కార్మికులకు సకాలంలో పనిముట్లు అందించమని అనేకసార్లు విన్నవించుకున్న కేవలం చీపురులు మాత్రమే ఇచ్చి మిగతా పరికరాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా పనిచేస్తారో మున్సిపల్ అధికారులే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కావున ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే స్థానిక సమస్యలను ఈనెల 16వ తేదీ లోపు తీర్చాలని లేనిపక్షంలో కార్మికులందరూ విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి రాము, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు చెప్పే రుద్ర మరియు కార్మికులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పై యువత పోరు కదం తొక్కిన విద్యార్థులు

**జగన్మోహన్ రెడ్డి పేరు వింటే గుర్తొచ్చేది చెప్పాడంటే చేస్తాడంతే వైసీపీ నేత ఆలూరు సాంబశివరెడ్డి**



**బుక్కరాయసముద్రం మార్చి 12 సూర్య న్యూస్** వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో చేపట్టిన యువత పోరు కార్యక్రమంలో ఆలూరు సాంబశివరెడ్డి పాల్గొన్నారు ముందుగా జిల్లా పరిషత్ దగ్గర ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివరెడ్డి మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వంలో ఎలక్షన్ మేనిఫెస్టోలో విద్యార్థులకు నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగ భృతి ఇవ్వడంలో విఫలమైందని రాష్ట్రంలోని విద్యార్థులను నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి హామీల నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని కాలయాపన చేస్తున్నారని ప్రజల పక్షాన ప్రశ్నిస్తే పరిపాలన పక్కన పెట్టి అరెస్టులు చేయడం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలిపెట్టిన కొత్తగా పిల్లలకు యూనిఫామ్ మారుస్తున్నారు వాటి మీద పెట్టిన దృష్టి నాడు-నేడు పనులు మీద ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు పథకాల పేర్లు మార్చినంత మాత్రాన జగనన్న చేసిన మంచిని ప్రజల గుండెల్లో నుంచి తీసివేయలేరు జగనన్న గత ఐదు సంవత్సరాలలో ఫీజు రీయంబర్స్మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యాలెండర్ ప్రకటించి నెరవేర్చిన ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుంది ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర సచివాలయాల్లో 1,25,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగనన్న మాత్రమే విద్యార్థులకు నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, వైసీపీ యుజవన విభాగం జోనల్ అధ్యక్షుడు చక్రధర్రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

### గౌడ సేవ సమితి ట్రస్ట్ ద్వారా...

# కల్లుగీత కార్మికుడికి ఆర్థిక సహాయం

**విడవలూరు మార్చి 12 సూర్య న్యూస్** మండల పరిధిలో ని దండిగుంట గ్రామంలో పోసిన వెంకటేశ్వర్లు అనే కల్లుగీత కార్మికుడు ఇటీవల ఈత చెట్లు గీస్తూ ప్రమాదవశాత్తూ



కిందపడి గాయాలయ్యాయి గీత వృత్తికి దూరమైనాడుఆ గీత కార్మికున్ని నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం మరియు గౌడ సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కోసూరు గోవిందయ్య గౌడ్ గారి ఆశయ సాధన నిమిత్తం ఆ సంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్ గౌడ్ గారి పర్యవేక్షణలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ గారు పరామర్శించి పదివేల రూపాయలు(10000) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల రామకృష్ణయ్య గౌడ్ , తాతా రమణయ్య గౌడ్ ,తాతా సుబ్బారావు గౌడ్ , దాసరి వెంకటేశ్వర్లు గౌడ్ , నిమ్మల మల్లికార్జున్ గౌడ్ , యువత కోశాధికారి కోసూరు చిన్న గోవింద్ గౌడ్ , కుడుముల మల్లికార్జున గౌడ్ , పోసిన కృష్ణమ్మ గౌడ్ , ఆలపాక పెంచల ప్రసాద్ గౌడ్ , ఉప్పాల శ్రీనయ్య గౌడ్ ,మారుబోయిన చిన్నయ్య గౌడ్ , పోసిన గోవర్ధన్ గౌడ్ ,గ్రామ గౌడ సంగీయులు మరియు కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరీక్ష విభాగాన్ని పరిశీలించిన

# వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి11 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని యూజీ, పీజీ పరీక్షల విభాగాలను వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ





పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్లు మంజూరు వంటి విషయాలలో పరీక్ష విభాగ సిబ్బంది ఎంతో నిబద్ధతతో పని చేయాలని అన్నారు. పరీక్ష విభాగం నుండి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పని చేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. డీన్ అండ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యలయంలో పరీక్ష విభాగ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరీక్ష నిర్వహణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణను ఆటోమేషన్ విధానంలోకి తీసుకువెళ్ళడంపై ఆరా తీశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఎక్కువ అనుబంధ కళాశాలలు ఉన్నాయని, పరీక్ష నిర్వహణ ఎంతో కష్టతరమైనదని అన్నారు. పరీక్ష విభాగ అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేస్తే సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య డి కళ్యాణి, పరీక్షా విభాగంలోని కాన్ఫిడెన్షియల్ సెక్షన్ స్పెషల్ ఆఫీసర్ డా. కె. దీప్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డా.బి.విజయకుమారి, సిస్టమ్ మేనేజర్ వి.ఎ.ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై

# మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలి

**- ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు షేకన్ బీ**

**ఆలూరు (రూరల్)మార్చి 12 సూర్య న్యూస్:** ఆలూరు పట్టణంలోని స్థానిక ఉరుకుంద ఈరన్న కొట్టాల కామ్రేడ్ జ్యోతి బసు భవన్ వద్ద అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం



ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐద్వా (మహిళా సంఘం ) మండల కార్యదర్శి కామ్రేడ్ రత్నమ్మ ఆధ్వర్యంలో ఐద్వా జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు షేకన్ బీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు ప్రజావ్యతిరేక విధానాలను ఆవలంబిస్తున్నాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏవి కూడా అమలు చేయడం లేదన్నారు. మహిళల ఆర్థికంగా నిలదొక్కుకోవాలని అనేక రకాలు అభివృద్ధి కార్యక్రమలు చేపడుతున్నాం అని గొప్పలు చొప్పడమే తప్ప క్రింది స్థాయి లో సరిగా అందటం లేదనే విషయాన్నీ గుర్తించాలని వారు అన్నారు. అభివృద్ధి పనులు కేవలం మాటల్లోనే, కాగితాలపైన మాత్రమే ఉన్నాయ్ కాని ఎక్కడ అమలు కావడం లేదన్నారు. ఈ టీడీపీ ప్రభుత్వం చెప్పే ఏ ఒక్క పథకం మహిళలకు అందలేదన్నారు. ఎన్నికలలో మహిళలకు ఆశ చూపి ఓట్లు దండుకొని మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. కాబట్టి వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేలు చేయాలనీ వారు ఆశాభావం వ్యక్తం చేశారు.మన అభివృద్ధి పనులు చేయించుకోవడానికి, టీడీపీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలని వారు మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాళ్లు గౌసియా బీ, నాగమణి, రాధమ్మ, భారతి, విజయలక్ష్మి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్లకు టెన్త్ ప్రశ్నపత్రాలు

**మహానంది మార్చి 11సూర్య న్యూస్:** జిల్లాలో ఈ నెల 17 తేదీ నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానుండగా వాటికి సంబంధించిన ప్రశ్నపత్రాలు జిల్లాకేంద్రానికి చేరుకున్నాయి.



వాటిని పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. జిల్లాలో 29 మండలాలు, 2 నగర పంచాయతీ, మూడు మున్సిపాల్టీలు ఉన్నాయి. కాగా ఐదు రూట్ల ద్వారా ఆయా ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లకు పరీక్షా పేపర్లను తరలించారు. నంద్యాల డీఈవో జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టమెంట్, రూట్ అధికారుల ద్వారా పరీక్షా పత్రాలను ఆయా పోలీస్ స్టేషన్లకు పంపించారు. జిల్లాలో 130 పరీక్షా కేంద్రాల్లో మొత్తంగా 25,542 మంది టెన్త్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మహానంది పోలీస్ స్టేషన్ కు మహానంది మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య ఆధ్వర్యంలో పదో తరగతి ప్రశ్న పత్రాలు మహానంది స్టేషన్ లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి, సీఆర్పీలు తిమ్మయ్య విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అన్యమత ప్రచారంన్ని అడ్డుకున్న విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు

**అన్యమత ప్రచారం పై ఫిర్యాదు చేసిన విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బిజెపి నాయకులు**







**సోమందేపల్లి మార్చి 12 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన లోని పెద్దమ్మ గుడి, అంబేద్కర్ సర్కిల్ సమీపంలో కర్ణాటకకు చెందిన కొంతమంది. క్రైస్తవ మత ప్రచారం చేస్తున్నారని విశ్వహిందూ పరిషత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అడ్డుకున్నారు.బుధవారం ఓ వాహనంతో పాటు మైక్ ద్వారా కొంతమంది హిందూ దేవాలయాల కూతవేటు దూరంలో అన్యమత ప్రచారం చేస్తుండడంతో సోమందేపల్లి మండల బిజెపి కన్వీనర్ మంజు నాథ్, తో పాటు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, నాయకులు, హిందూ మత కులస్తులు, తదితరులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఏలా సమావేశం నిర్వహించారని నిలదీశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. తాము అన్యమత ప్రచారం చేయటం లేదని గంజాయి,మద్యపానం, ధుమపానం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్యమత ప్రచారకులు తెలిపారు. కానీ వారు అంబులెన్స్ వాహనంలో వచ్చి బహిరంగంగా పోలీసుల అనుమతి లేకుండా మైకులు పెట్టి ప్రచారం చేయడం ఎంతవరకు చదవని, ఇలాంటి వాటిపై కఠినమైన చర్యలు ప్రభుత్వం అలాగే పోలీసులు చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు విశ్వహిందూ పరిషత్ నాయకులు,కార్యకర్తలు, సోమందేపల్లి పోలీసుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల కన్వీనర్ మంజునాథ్, పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ రమేష్ బాబు వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సూర్య

గురువారం 13 మార్చి, 2025

# ఖాతాదారుల సేవే లక్ష్యంగా ముందుకు..

### కెనరా బ్యాంక్ ఎ జిఎం.లారెన్స్

**చిలమత్తూరు మర్చి 12సూర్య న్యూస్:** ఖాతాదారులసేవేలక్ష్యంగాముందుకెళుతున్నామని కెనరా బ్యాంక్ ఎ జిఎం లారెన్స్ పేర్కొన్నారు. చిరమత్తూర్ కెనరా బ్యాంక్ 50 ఏళ్ల





వజ్రోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని బుధవారం చిరమత్తర్ సిండికేట్ బ్యాంక్ ఆవరణంలో ఖాతాదారుల సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక కెనరా బ్యాంకులో 27 వేల మంది ఖాతాదారులు ఉన్నారని వారికి అవసరమైన సేవలు అందిస్తూ 50 ఏళ్లుగా ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందుకెళ్తున్నామన్నారు.. బ్యాంకులో 6000 మందికి పైగా వ్యవసాయ రైతులు రుణాలు పొందాలని..బంగారం, విద్య, పర్సనల్, వ్యాపార రుణాలు, పరిశ్రమలకు భారీగా అందిస్తున్నామన్నారు. మహిళల ఖాతాల్లో ఐదు వేల రూపాయలు ఏంజిల్ ఖాతాలో ప్రారంభిస్తే..వారికి 3 లక్షల వరకు క్యాన్సర్ ట్రీట్మెంట్ కు..బీమా సదుపాయం ఉంటుందన్నారు. డిపాజిట్ మొత్తం పెరిగే కొద్దీ.. భీమా మొత్తం కూడా పెరగనుందన్నారు. ఇక 17 నుంచి 28 సంవత్సరాల్లోపు విద్యార్థులకు తక్కువ వడ్డీకే విద్యా రుణాన్ని అందజేస్తున్నామన్నారు.బ్యాంకు మేనేజర్ షేక్ షాజీద్ మాట్లాడుతూ 50 ఏళ్లు వసంతాలు జరుపుకుంటున్న కెనరా బ్యాంక్ ఖాతాదారులకు మరింత చేరువై.. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు సకాలంలో పనులు చేస్తూ ముందుకెళ్లడమేధ్యేయంగాపెట్టుకున్నామన్నారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఏటీఎం భారతి మాట్లాడుతూ మహిళా సంఘాలు 600 వరకు ఉన్నాయని ఒక్క సంఘంలో 10 మందికి నుంచి సభ్యులు ఉన్నారని.. ప్రతి సంఘానికి మూడు లక్షల నుంచి 20 లక్షల వరకు రుణాన్ని స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందన్నారు. చిలమత్తూరు మహిళా సంఘాలే 40 కోట్ల వరకు లావాదేవీలు నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### రూ.60 కోట్ల విలువైన 650-2 సర్వే నంబర్ జరిగిన

# భారీ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టండి

### సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు

**ధర్మవరం మార్చి 12 సూర్య న్యూస్** పట్టణం లో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు



మాట్లాడుతూ ధర్మవరం పట్టణం లోని బెంగళూరు వెళ్లే రోడ్డు నందు గల 650-2 సర్వే నంబర్ లో 60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్ల కు అందకుండా తమ బినామీ పేర్లతో ఆ భూమిని అంతా నొక్కేశారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారు. 1996 లో ప్లంబర్ అంతా ఒక యూనియన్ గా ఏర్పాటు చేసుకొని పట్టాల కోసం ప్రభుత్వాన్ని విన్నవించుకోగా వారికి మంజూరు చేసింది. అయితే సదరు భూమి మాది అంటూ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో అప్పటినుంచి అది పెండింగ్లో పడుతూ వచ్చింది. గత వైసిపి ప్రభుత్వంలో భూమి యజమానులు ప్లంబర్స్ యూనియన్ రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని తీర్పునిచ్చింది. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్ ని కూడా తొక్కి పెట్టేసి యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచేశారు. అప్పటి అధికార పార్టీ వైసీపీ సహకరించినందుకు నజరానాగా అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి అనుచరులకు కూడా 10 పట్టాలు అప్పనంగా ఇచ్చేశారు. పట్టాలు ఇచ్చినందుకు అప్పటి ఎమ్మార్వో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ కూడా 21,24,66 నెంబర్ గల పట్టాలు బినామీ పేర్లతో కేటాయించి వాటి అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును సదరు తాసిల్దార్, అప్పటి కమిషనర్ కు నజరానాగా ఇచ్చినట్లు సమాచారం. 60 కోట్ల విలువైన 2 ఎకరాల భూమి కేవలం యూనియన్ లోనీ ముగ్గురు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. ఆ ముగ్గురిలో డి రాజు, డి సురేంద్రలు అన్నదమ్ములు కావడం విశేషం. మరో వ్యక్తి ఎన్. లతీఫ్ లు ఉన్నారు. రూ. 60 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమిని యూనియన్ ముసుగులో తల్లి, తండ్రి, సోదరి, తోడల్లుడు, కూతురు, మరదలు, మేనల్లుడు, సోదరుడు, అత్త, స్నేహితుల పేర్లు పెట్టీ నిండా దోచేసారాన్నారు. వీరిపై చట్టబద్ధంగా విచారించి అసలైన హర్హులకు విలువైన పట్టాలు అందేలా చర్యలు తీసుకొనీ సదరు వ్యక్తులపై 420 కేసులు నమోదు చేయాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, పోలా లక్ష్మీనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు,వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా కార్యదర్శి సకల రాజా,ఆదినారాయణ,మల్లి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సన్న పెద్దన్న, నాగభూషణ,మహిళా సమైక్య పట్టణ నాయకులు లలిత, లింగమ్మ, ఈరమ్మ,ఎలక్ట్రానిక్స్ ప్లంబర్స్, గోవిందు రాజు, తాజ్, సుబ్బయ్య,రామక్రిష్ణ, శ్రీరాములు, నాగరాజు, మనోహర్, బాబావలి, మసూద్, మస్తాన్, కేశవ,రామాంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తాళ్ళపూడి మార్చి 12 సూర్య న్యూస్ :** వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తూ. గో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆదేశాల మేరకు తాళ్లపూడి



మండలంలోని పెద్దేవంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరావు మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అయిన ప్రజలకు సంక్షేమ పాలన వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అందించారని కొనియాడారు.

# జామాయిల్ కర్ర ట్రాక్టర్ల అధిక లోడుకు అడ్డగింపే లేదా...!

### ప్రమాదాలు సంభవిస్తేనే స్పందిస్తారా..!...రహదారులు ఛిద్రం... తెగిపడుతోన్న విద్యుత్ తీగలు

### సాధారణ ప్రజానీకానికి తప్పని తిప్పలు...దక్షిణ అయోధ్యకు వచ్చే భక్తులకు సైతం వీడని వ్యధ

**బూర్గంపాడు మార్చి 12 సూర్య న్యూస్ :** అధిక లోడుతో వస్తున్న జామాయిల్ కర్ర ట్రాక్టర్ లు మండల ప్రజలను తీవ్ర భయాం దోళనకు గురిచేస్తున్నాయి. వాహనాదార్లు... భవిష్యత్తులో ప్రజలకు ఏ విధమైన అభద్రత భావం రాకుండా వారి సేఫ్టీ కోసం పని చేయాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఇక్కడ వరిపాటిగా మారింది. రాకపోకలు సునాయాసంగా సాగిపోవడానికి దోహదవడాలే కానీ అధిక లోడ్లతో కర్ర ట్రాక్టర్ ప్రయాణాలతో రహదారులు ఛిద్రమవుతుండటం కడు శోచనీయం. ఇందుకు బలి పశువుల అక్కడి ప్రజానీకం. గుంతలు పడ్డ రోడ్లపై వాహనాలు నడువుతూ నరకాన్ని చవిచూస్తున్నారంటే అతిశయోక్తి కాదేమో. మరిన్ని వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో జామాయిల్ కర్ర నుబాబుల్ ను పొరుగున ఉన్న సారపాక లోని ఐటీసీ పేపర్ బోర్డుకు సాగనం పడానికి కక్కుర్తి చేష్టలు, పరిమితి కి మించి అధిక లోడ్లతో ట్రాక్టర్లు తమ వనిని నిర్లక్ష్యంగా కానిచ్చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర భయానికి, చావుకు మధ్య ఊగిసలా డుతున్నారని చెప్పవచ్చని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**కిల్లింగ్... ఓవర్ లోడింగ్:-** ట్రాక్టర్లు ఓవర్ లోడ్, అతి వేగం వల్ల తరచూ ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఓవర్ లోడ్ ఉండటం వల్ల డ్రైవర్ కు లారీ బ్యాలెన్స్ చేయడం కూడా కష్టమవుతుంది. ప్రమాదాలు జరుగుతాయి. అధిక లోడు వల్ల టాక్టర్లు తరచు రిపేర్లు వచ్చి రోడ్డుపై ఆగిపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వచ్చి వాహనదార్లు, ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.



ట్రాక్టర్ బయటకు వచ్చేలా కర్రలు ఉండటం వల్ల విద్యుత్ తీగలకు తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. అంతేగాకుండా ఓవర్ లోడ్, మితిమీరిన వేగంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా కొంతమందిలో ఎలాంటి పరివర్తన రాకపోవడం కడు శోచనీయం. అంతేగాకుండా రహదారులను పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తోన్న ఓవర్ లోడ్ ట్రాక్టర్ల పై చర్యలు తీసుకోకపోతే సాధారణమైన ప్రజానీకానికి అష్ట కష్టాలే అని చెప్పవచ్చు. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో అమాయక ప్రజల చావుకు కారణ భూతమవుతుందని చెప్పవచ్చు.

**అధిక లోడు ట్రాక్టర్లతో రహదారులు ఛిద్రం :-** నిబంధనలకు విరుద్ధంగా పరిమితి, వరిమాణానికి మించి భారీ జామాయిల్ కర్రతో నిత్యం ఈ మార్గంలో ట్రాక్టర్లు వెళ్లడం వల్ల రహదారులు కొంత కాలానికే ఛిద్రమవుతున్నాయి. ఈ భారీ లోడు లారీల తాకిడి వల్లే రహదారి దారుణంగా తయారైంది. ఫలితంగా స్థానిక ప్రజానీకం, అటువైపుగా వచ్చీపోయే ప్రయాణీకులకు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. అంతేగాకుండా దక్షిణ అయోధ్య గా పిలువబడే భద్రాచలంకు వెళ్లే రహదారి కూడా ఇదే కావడంతో ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం తలలు పట్టుకుంటున్నారంటే అతిశయోక్తికాదేమో. ఇదెక్కడి రోడ్లురా బాబు... తాము పుణ్యం చేసుకుందామని వస్తే... నరకం చూపిస్తున్నారనేలా ఇక్కడి రహదారులు జవాబిస్తున్నాయని అనుకోరా మరీ.

**జాడ లేని తనిఖీలు:-** ఓవర్ లోడింగ్ వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాల్సిన రవాణాశాఖ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రమాదాలు జరిగిన సమయంలో కేవలం ప్రజల దృష్టిని మళ్లించేందుకు నామమాత్రంగా తనిఖీలు చేపడుతున్నారని స్థానికులు మండి పడుతున్నారు. ప్రమాదాలు జరిగితే కానీ స్పందించే స్థితిలో లేరని వీరి నిర్వాకం కనిపిస్తోందని పలువురు విద్యావంతులు మండిపడుతున్నారు. ఐటీసీ కర్మాగారం వారు కూడా ఓ కన్నేసి ఇలాంటి వాహనాదారులను నివారించేలా చర్యలు తీసుకోవడంలో భాగస్వాములు కావాలని, ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించి మీకు మేమున్నా మని అవగాహన కార్యక్ర మాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు రాజకీయ పార్టీల నాయకులు అభిప్రాయప డుతున్నారు.

### భూ రిసర్వే పనులను పరిశీలించిన

# ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 12 సూర్యన్యూస్ :** జిల్లా లోని కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలోని భూ రి సర్వే పనులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పరిశీలించారు.ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులను రీసర్వే పనులు ఎంతవరకు జరిగింది ఇంకా గ్రామంలో ఎంతవరకు రిసర్వే చేయవలసి ఉన్నది అని వివరణ అడిగారు. రైతులుకు రిసర్వే వలన ఉపయోగాలు వివరించారు.అలాగే గండేపల్లి గ్రామంలో ఉన్న రైతులు వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి వివరించినారు సెంటిని ఫ్యాక్టరీ వారు వాహనాలను సమయపాలనలు లేకుండా గ్రామాలలో విచ్చలవిడిగా తిరగటం వలన పొల్యూషన్ ఎక్కువై గ్రామస్తులము అనారోగ్యాల బారిన పడుతున్నామని ,చెరువు కింద ఉన్న 25 ఎకరాలకు ఫ్యాక్టరీ వ్యర్థ నీరు వదలడం వల్ల పంటలు పండటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.అదేవిదంగా గ్రామంలో ఉన్న ఏటిలోని నీటిని ఎత్తిపోతల స్కీమ్ నుంచి ఫ్యాక్టరీ లో ఉన్న చెరువులకు నింపుతున్నారని ఇలా అయితే ఎండాకాలం మా గ్రామస్తులుకు మంచి నీళ్ల సమస్య వస్తదాని తెలిపారు. ఏదో నామమాత్రంగా నెలకు ఒకసారి కంపెనీ నుంచి వచ్చే వ్యర్థ నీటిని రోడ్లపై స్ప్రే చల్లుతున్నారని వాటి వలన దుర్వాసన ఎక్కువై దోమల బెడద అధికంగా ఉంటుందని కలెక్టర్ దృష్టికి గ్రామ రైతులు వివరించారు.అనంతరం కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టుకొమ్మ గ్రామాలు, గ్రామాలలోని రైతేనని అటువంటి రైతుకు అన్యాయం జరగటానికి ఈ ప్రభుత్వం సహించలేదని ఈ విషయాన్ని కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు తెలుగుదేశం నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

### జనసేన పార్టీ మండల కో కన్వీనర్ మహానంది (నందు)

**దేవనకొండ మార్చి 12 సూర్య న్యూస్ :** ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ ను విజయవంతం చేయాలని జనసేన పార్టీ మండల కో కన్వీనర్



మహానంది (నందు) అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజక వర్గం జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావడంతో నియోజకవర్గంలోని 6 మండలాల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, రెట్టింపు ఉత్సాహంతో సభకు తరలిరావాలని వారు అన్నారు.ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

### ఆలూరులో ఘనంగా వైకాపా...

# ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బి విరుపాక్షి

**ఆలూరు (రూరల్) మార్చి12 సూర్య న్యూస్:** పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదుట వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ఆలూరు తాలూకా ఎమ్మెల్యే వీరుపాక్షి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైకాపా జెండాను కార్యకర్తల నడుమ అట్టహాసంగా ఎగురవేసి, స్థానిక సచివాలయం వద్ద గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు పుట్టిన పార్టీ అని, అలాంటి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో మేనిఫెస్టోను తయారుచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం పెంచిన వృద్ధాప్య వికలాంగుల పింఛన్లు తప్ప ఇప్పటిదాకా ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశం పెట్టలేని అసమర్ధ ప్రభుత్వమని ఎద్దేవ చేశారు. కార్యకర్తలకు మిఠాయిలను తినిపించి కేకులను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల వైకాపా కన్వీనర్లు మల్లికార్జున, షఫీవుల, హొళగుంద జడ్పిటిసి బావ శేషప్ప, హొళగుంద వైస్ ఎంపీపీ భర్త సింధువాళ్ళం హనుమప్ప, ఆలూరు ఎంపీటీసీ భాస్కర్ నాయుడు, అరికెర వీరేష్, ఎస్కే గిరి, వివిధ మండలాల వైకాపా ముఖ్య నేతలు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు బివిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

**కొవ్వూరు మార్చి 12 సూర్య న్యూస్ :** మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కొవ్వూరు లయన్స్ క్లబ్ పనిచేస్తుందని జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు అన్నారు మంగళవారం కొవ్వూరు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వార్షిక అధికారిక పర్యటన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆరుగురు మహిళలకు గవర్నర్ ద్వారా ట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మద్దిపాటి



వివి సత్యనారాయణ, జిల్లా లయన్స్ నాయకులు చినబాబు చౌదరి పాల్గొన్నారు .

# ఈ నెల 20లోగా ఐగాట్ కర్మయోగి కోర్సులను పూర్తిచేయాలి

### నిరంతర స్వీయ అభ్యసనంతో సమర్థవంతంగా విధుల నిర్వహణ...అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 12 సూర్య న్యూస్** ఆధునికతకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా సేవలందించాలన్నా భవిష్యత్తు కార్యాచరణకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నా నిరంతర అభ్యసన అవసరమని.. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కర్మయోగి భారత్ ద్వారా అందించే ఆన్లైన్ కోర్సులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తిచేసి, సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, సిబ్బందికి సూచించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్డీపీఎస్) సీనియర్ సలహాదారు ఎం.వెంకటేశ్వర స్వామితో కలిసి ఐగాట్ కర్మయోగి కోర్సులపై వివిధ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ తాను కూడా ఇటీవల మూడు కోర్సులను పూర్తిచేయడం జరిగిందని.. జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఈ కోర్సులను పూర్తిచేయాలన్నారు. సీఎఫ్ఎంఎస్తో



అనుసంధానించిన మొబైల్ నంబర్తో https://igotkarmayogi.gov.in/ఛ/ వెబ్సైట్లో లాగిన్ అయి హార్ట్ ఇన్ గవర్నెన్స్, కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, ఓరియెంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ కోర్సులు పూర్తిచేయొచ్చన్నారు. మొబైల్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని కూడా ఈ కోర్సులు పూర్తిచేయొచ్చని తెలిపారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి కర్మచారి నుంచి కర్మయోగిగా మారి సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలుకల్పించే ఆన్లైన్ స్వీయ అభ్యసన సర్టిఫికెట్ కోర్సుల వివరాలను వెంకటేశ్వరస్వామి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ మూడు కోర్సులను 90 నిమిషాల వ్యవధిలో చాలా తేలిగ్గా పూర్తి చేయడం ద్వారా కర్మ పాయింట్లు సాధించవచ్చని, ఉత్తమ ప్రతిభ చూపిన కర్మచారిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాడ్జెట్స్, రివార్డులు, సర్టిఫికేట్లతో పాటు ముఖ్య మంత్రి చేతుల మీదుగా నగదు బహుమతి కూడా ఉంటుందని వివరించారు. ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావు మార్గనిర్దేశకత్వంతో కోర్సుల పూర్తికి ఉద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మచిలీపట్నంలో వైసీపీ భారీ ర్యాలీ

**కదం తొక్కిన వైసీపీ నేతలు కార్యకర్తలు**

**ఫీజుల బకాయిలు చెల్లించాలని మచిలీపట్నం మెడికల్ కాలేజీ అమ్మక నిలుపుదల చేయాలని నినాదించిన వైసీపీ నేతలు**

**జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించిన వైసిపి...పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందించిన వైసిపి నేతలు**

మచిలీపట్నంలో భారీ పోలీసు బందోబస్తు సెక్షన్ 30 అమలు








**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం (కలెక్టరేట్)మార్చి 12సూర్య న్యూస్:** వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఫీజు ఫోర్ కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా మచిలీపట్నంలో వైసిపి భారీ ర్యాలీ నిర్వహించింది గురువారం ఉదయం మాజీ మంత్రి పేర్ని నాని నివాసగృహం నుండి వందలాది మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా కాలినడకన జిల్లా కలెక్టరేట్ కు తరలివచ్చారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి పేర్ని నాని అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాము, పెడన వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రాము లతోపాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ఫీజుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని మచిలీపట్నం మెడికల్ కాలేజీ అమ్మకాని నిలుపుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదించారు. మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ లో నిర్వహించిన ధర్నాలు పలువురు వైసిపి నేతలు ప్రసంగించారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని వైసీపీ నేతలు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం మాజీమంత్రి పేర్ని నాన్ని మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎక్కడ కాంట్రాక్టర్లకు డబ్బులు రావాలో అక్కడికి పరుగులు తీస్తోంది. కానీ నిరుపేదల సమస్యల పరిగెడుతున్నాయి. కానీ ప్రభుత్వం పరిగెత్తలేదు. పెన్షన్ లు ఇస్తున్నాము అనే పేరుతో కోత పెడుతున్నాయి. గత తొమ్మిది నెలల కాలంలో కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదు అని విమర్శించారు. ప్రజలకు ఏమి చేస్తున్నారు. అనే విషయానికి వస్తే హెలికాప్టర్ల ద్వారా వెళ్లి పెన్షన్లు ఇవ్వడం తప్ప మరేమీ ఈ తొమ్మిది నెలల కాలంలో కనిపించడం లేదన్నారు. జరిగిన తొమ్మిది నెలల కాలంలో ఏ ఒక్క విద్యార్థికి కూడా ఫీజు కానీ మెస్ ఛార్జి గాని చెల్లించలేదు కానీ వాటిపై ఆధారపడి చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల వసస్థ చదువులు మాత్రమే ఆ ఇంటిని ఆ కుటుంబాన్ని బాగు చేస్తాయని నమ్మిన వారు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. అందుకే ఎలాంటి ఆలస్యం లేకుండా ఫీజులు మెస్ చార్జీలను చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు. నేడు ప్రజలు కన్నీరు పెడుతున్నారు. విద్యుత్ వైర్లు పట్టుకుంటే షాప్ కొట్టేది ఇప్పుడు బిల్లులు పట్టుకుంటే షాక్ కొడుతున్నాయి. అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వరికుప్పల పొలాల్లోనే ఉన్నాయి. కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూతపడినాయి. ఆరుగాలం పండించిన పంటలోగిట్టుబాటు ధర లేదు అని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు పేర్ని కిట్టు సింహాద్రి వికాస్ లతోపాటు వైసిపి కార్పొరేటర్లు మాజీ జడ్పిటిసిలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ యువత పోరు

**పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి, విశ్వరూప్, గొల్లపల్లి సూర్యరావు**

**అమలాపురం కలెక్టరేట్ వద్దకు చేరుకుని ఆర్డీవో కి వినతిపత్రం**








**రావులపాలెం /అమలాపురం మార్చి 12 సూర్య న్యూస్:** విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయ వద్ద వైయస్సార్ సిపి కార్యకర్తల నాయకులు తో వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి పినిపి విశ్వరూప్, గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే కొత్తపేట చిర్ల జగ్గిరెడ్డి, పిల్లి సూర్యప్రకాష్, కలిసి గళం విప్పి నిరసన వ్యక్తపరిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగిరెడ్డి రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్సీపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అక్కడి నుండి కొత్తపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్లి కొత్తపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు పేషెంట్లకు దుప్పట్లు, వస్త్రాలు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన యువత పోరు,కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ నాయకులు, అమలాపురం నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా అమలాపురం కలెక్టరేట్ వద్దకు చేరుకుని ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు

## కూటమి నాయకుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

**- ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జి తెర్నకల్ వెంకప్ప**

**ఆలూరు /ఆస్పరి మార్చి 12 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా నడిపిస్తున్నదని, అందులోనూ కూటమి నాయకుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని





ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జి తెర్నకల్ వెంకప్ప అన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లోన్ ఇప్పిస్తామని కొందరు 20 వేల రూపాయలు చెల్లించమని అడుగు తున్నారని,తమ దృష్టికి కొంతమంది నాయకులు తీసుకువచ్చారనీ, కూటమికి చెడ్డ పేరు తీసుకొస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికారులకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఏ ఒకరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అలాగే రాజకీయ జోక్యం లేకుండా ఉపాధి హామీ (ఫీల్డ్ అసిస్టెంట్), మధ్యాహ్న భోజనం పథకాలను గ్రామ సభ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మరియు పేరెంట్ టీచర్స్ మీటింగ్ ద్వారా అమలు చేయాలన్నారు. మితిమీరిన రాజకీయ జోక్యము ప్రజా పరిపాలనకు విరుద్ధం. భవిష్యత్తుకు చెడ్డ పేరు తప్ప మంచి పునాదులు వేయలేవని అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి నేతలు సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు జనసేన కార్యకర్తలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కురువ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు అరవింద్ యాదవ్, నాయకులు శ్రీనివాసులు, రాఘవేంద్ర, జగన్నాథ్, ఉరుకుందు, ఉగాది, అంజి, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 2 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులు

**బూర్గంపాడు మార్చి 12 సూర్య న్యూస్:** మండలం లో సారపాక పంచాయితీ పరిదిలోని తాళ్లగు మ్మూరు సబ్ స్టేషన్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ను ఈఈ మహేందర్



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని అన్ని ప్రాంతాలలో అంతరాయం లేని విద్యుత్తును అందించేందుకు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా సారపాకలో అడిషనల్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభిస్తున్నట్లు ఈ ఈ మహేందర్ తెలిపారు. సారపాక గ్రామంలో రోజురోజుకీ పబ్లిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఇండస్ట్రియల్ కారిడార్ కావడంతో వేసవికాలంలో గానీ సాధారణ సమయాల్లో కానీ కరెంటు నిరంతరం సరఫరా చేయటానికి తమ శాఖ ప్రయత్నం చేస్తున్నట్లు అందులో భాగంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టి ఈ ప్రాంత వాసులకు ఇబ్బందులు లేని విద్యుత్ అందించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో (ఈ ఈ)జి. మహేంద్ర తో పాటు (ఏడి)కె. జీవన్ కుమార్, బి వెంకటేశ్వర్లు,జె. రాంబాబు,టి. వేణు ,ఉపేందర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు లేక నిలిచి పోయిన ఇంటి నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.50 వేలు ఆర్థిక సహాయం

**ఆర్థిక చేయూత స్థైర్యం ఇచ్చిన బి చిన్నారి**

**రాజమహేంద్రవరం మార్చి 12 సూర్య న్యూస్:** డబ్బులు లేక నిలిచి పోయిన ఇంటి నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.50 వేలు ఆర్థిక సహాయం వల్ల మా స్వంత ఇంటి కల సాకారం కానున్నదని బంటుమిల్లి చిన్నారి, మనోహర్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.



బుధవారం రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు గ్రామానికీ చెందిన లబ్దిదారుల కలిసి వారికి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం వివరాలు హౌసింగ్ అధికారులు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్దిదారులు బంటుమిల్లి చిన్నారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసుకోలేని వారికీ ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిసి ఇంటి నిర్మాణం తిరిగి చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చినా, ఆర్థిక ఇబ్బందులూ వల్ల ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యడం సాధ్యం కాలేదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించిన 50 వేల రూపాయలతో ఇంటి నిర్మాణ పనులను పూర్తి చెయ్యగలం అనే నమ్మకం పెరిగిందన్నారు. బీసీ లకి రూ.50 వేలు ఆర్థిక సహాయం వల్ల ఇంటి నిర్మాణ పనుల కొరకు ముందుకి రావటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, బిసి లకి రూ.50 వేలు చొప్పున, ఎస్టి లకి రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు హౌసింగ్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యని లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. మే నెలాఖరు లోగా ఈ మొత్తం తో ఇంటిని పూర్తి చేసుకోవలెను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈ ఈ జీ రాజ్ కుమార్, రూరల్ ఏ ఈ హౌసింగ్ ఎన్ ఆర్వీ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## అపార జ్ఞాన సంపన్నుడు గొర్రెపాటి పార్థసారధి

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ ఘన నివాళి**

**కృష్ణా/బ్యూరో అవనిగడ్డ మార్చి 12సూర్య న్యూస్:** అపార జ్ఞాన సంపన్నుడు గొర్రెపాటి పార్థసారధి అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం మోపిదేవి మండలం





పెద్దకళ్లేపల్లిలో ఇటీవల మృతి చెందిన గ్రామ ప్రముఖులు, దానశీలి పార్థసారధి సంస్మరణ సభ జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి పార్థసారధి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పార్థసారధి గ్రామానికి చేసిన సేవలనుస్మరించుకున్నారు. కార్య క్రమంలో మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాం జనేయులు, సర్పంచ్ అరజా సంధ్యారాణి, గ్రామ ప్రముఖులు అరజా కిరణ్ కాంత్, నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపాటి దుర్గా నాగేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు తోట కృష్ణాంజనేయులు, బాదర్ల లోలాక్షు నాయుడు, గ్రామ పెద్దలు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను పంపిణీ



**గుంతకల్లు మార్చి 12 సూర్య న్యూస్ :** పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు పట్టణానికి చెందిన జి.ఆర్.పి హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు ప్యాడ్ లను, పెన్నులను పంపిణీ చేశారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆయన ప్యాడ్ లను,పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న బాండ్ పేరుతో మోసాలు

**అమాయక ఆదివాసి రైతులకు నకిలీ విత్తనాలు మందులు సరఫరా చేసిన డీలర్ పై చర్యలు తీసుకోవాలి: జిఎస్ పి డిమాండ్**

**చర్ల మార్చి 12 సూర్య న్యూస్:** అమాయక ఆదివాసీ రైతులను అసరాగా చేసుకొని మెక్కజొన్న బాండ్ పేరుతో నకిలీ విత్తనాలు,మందులు సరఫరా చేసిన డీలర్లపై తగిన చర్యలు



తీసుకోవాలని జిఎస్ పి నాయకులు పాయం సత్యనారాయణ అన్నారు. చర్ల మండలంలోని గొండ్వాన సంక్షేమ పరిషత్ బృందం బుధవారం నకిలీ మొక్కజొన్న బాండ్ విత్తనాలతో మోస పోయిన తిప్పపురం, రాళ్లపురం,గిసరెల్లి, చిన్న మిడిసీలేరు, చెలమల, ఉయ్యాల మడుగు, కొత్తూరు ఆ గ్రామాలకు సంబంధించిన రైతులను ఉయ్యాల మడుగు గ్రామంలో రైతులతో మాట్లాడా రు ,ఆదివాసి రైతులు వారికి జరిగిన మొక్కజొన్న బాండ్ పంట నష్టాన్ని, వివరిస్తూ లబోదిబోమన్నారు. దీనిపై సంఘ నాయకులు పాయం సత్యనారాయణ స్పందిస్తూ ఏజెన్సీలో పుట్టగొడుగుల్లా ఎలాంటి, అనుమతులు లేకుండా,నకిలీ విత్తనాలు మొక్కజొన్న బాండ్ పేరుతో అటవీ ప్రాంత ఆదివాసి రైతులకు ఒక ఎకరాకు మూడు టన్నులు దిగుమతి వస్తుందని చెప్పి టన్ను 36వేల రూపాయలు ఉంటుందని, అబద్ధపు ప్రచారం చేసి నకిలీ మొక్కజొన్న విత్తనాలు అంట కట్టేరని మండిపడ్డారు. ఆ ప్రాంతాల రైతులు అందరూ మూడు నెలలు కాయ కష్టం చేసి, అధిక దిగుబడి వస్తుందని రైతన్న ఆశ తో పంట సాగు చేశారు .తీరా చూస్తే ఆ పంటలో ఉన్న మొక్కజొన్నలు కనీసం కంకిలో గింజలు లేనటువంటి పరిస్థితి. దాపరించిందని అన్నారు. అటవీ ప్రాంత ఆదివాసి రైతులను నట్టేట ముంచిన డీలర్.వాసుబాబు ఏజెంట్ కొప్పుల శ్రీనివాస్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ అన్నారు. ఏజెన్సీలో అటవి ప్రాంతా ఆదివాసులను మోసం చేసే వారిపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని, డీలర్ ఏజెంట్ నిర్వహిస్తున్న షాపుల పై తనిఖీలు జరిపి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన ఆదివాసి రైతులకు ఎకరాకు 65 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్ చేస్తుంది. రైతులకు న్యాయం చేయని ఎడల గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసులను ఐక్యం చేసుకొని, ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, రైతులు మడకం జీవన్, వాసం కన్నారావు, మడకం రాజశేఖర్, శ్యామల లక్ష్మణరావు,బాడిస, సర్వేశ్వరరావు,కుంజా శ్రీను, శ్యామల శేఖర్, వాసం నాగేశ్వరావు, వాసం వెంకటేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

## 17న చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయండి -మండల సి. పి. ఏం పార్టీ

**చిలమత్తూరు మార్చి 12సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కోడూరుగ్రామ పంచాయతీ కరపత్రాలు విడుదల చేస్తూ కార్మికులతోకార్యాలయం లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి గ్రామపంచాయతీలో ప్రజలకు అనేక సేవలు అందిస్తూ పర్యావరణ కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకుండా బానిస లుగా తయారుచేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల తలరాతలు మా ర లేదు కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న జీవోలు ప్రభుత్వం అట్టకెక్కిచ్చాయి తెలంగాణ ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాలో కి జీతాలు చెల్లిస్తున్నారు .ఆ విధంగానే ఏపీ ప్రభుత్వం కూడా కార్మికులకు వేతనాలు చెల్లించి కనీస సౌకర్యాలు యూనిఫామ్ ,గుర్తింపు కార్డులు, నూనె, సబ్బులు ,చెప్పులు గ్లౌజు లు ఇవ్వడం లేదు రాష్ట్రంలో తెలుగుదేశం కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ కష్టాలు తీరుతాయని ఇతర కార్మికులతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు కూడా ఆశించారు రాజకీయ కక్ష సాధింపులతో అనేక మందిని అక్రమంగా తొలగించారు .తెలుగుదేశం కూటం ప్రభుత్వం వచ్చాక ఈ పాలల్లోనే వందలాది మంది కార్మికులను అక్రమంగా తొలగించారు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి జీతభత్యాలు పెంచాల్సిన



సమయం గ్రామపంచాయతీలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారు పదే పదే ప్రకటిస్తున్నారు. కానీ పంచాయతీ కార్మికుల ఉ సేత్తడం లేదు ఇప్పటికైనా తెలుగుదేశం కోటి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలను దారిద్రం నుండి గట్ట గట్టకెక్కించాలని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది. మా డిమాండ్స్: 1)గత 8 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుతే మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీవో నెంబర్ 36, 1బి3బి 2024 ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి చెల్లించాలి,2) అక్రమంగా తొలగించిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలి, 3)1999 లో జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 551 ప్రకారం కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ,కనీస వేతనాలు ,ఈపీఎఫ్ ,ఈఎస్ఐ అమలు చేయాలి, 4) ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలి బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి, 5) జీవోలు 132 ,142, 680 లను ఏ విధమైన మినహాయింపులు లేకుండా అమలు చేయాలి6) టెండర్లకు సంబంధించి హైకోర్టు తీర్పు ను అన్ని స్థాయిలో అమలు చేయించాలి. అమలు చేయి నిరాకరించిన అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, 7) పార్ట్ టైమర్లు కు ప్రభుత్వమే ఎంటీఎస్ వేదనలు చెల్లించాలి 8) కార్మికులందరికీ యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనె ,టీచింగ్ చార్జీ లు టవల్స్ ఇవ్వాలి, 9) పనిముట్లు కిట్లు సకాలంలో అందించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రామచంద్ర, రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు గౌస్, చలపతి, రఫిక్, నరసింహప్ప, వేమారెడ్డి, నాగప్ప, ఆదిలక్ష్మి, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 13 మార్చి, 2025

## వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు

# విజయవంతం

**భారీగా తరలి వచ్చిన విద్యార్థులు, యువత**

**చంద్రబాబు సర్కార్ పై నిరసన గళం విప్పిన విద్యార్థి సంఘాల నేతలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేత వైఎస్సార్సీపీ నాయకులు**

**నంద్యాల మార్చి 12సూర్య న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో జిల్లా కేంద్రాలలో యువత పోరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నంద్యాల జిల్లా పరిదిలోని అన్ని నియోజక వర్గాల ఇంచార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రజలు యువత పోరు కార్యక్రమంలో పాల్గొని అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని, నిరుద్యోగ బృతి చెల్లించాలని లేదా ఉద్యోగాలను కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తుతో చెలగాటం ఆడవద్దని, మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరంచేయరాదని, ప్రభుత్వమే నిర్వహించాలని కోరడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు యువత పోరు కార్యక్రమం వివరాలను తెలిజేస్తూ, కూటమి ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని, అధికారం చేపట్టిన నాటి నుండి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బాకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్యను రూపుమాపుతామని 20లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని లేనిపక్షంలో నిరుద్యోగ యువతకు నెలకు 3వేల రూపాయల బృతిని చెల్లిస్తామని మోసపు వాగ్దానాలు, బూటకపు మాటలతో యువతను మోసం చేశారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి అందులో కేవలం సామాజిక పెన్షన్ మాత్రమే ఇవ్వగలిగారని మిగతావాటిని గాలికి వదిలేశారని అన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే అందులో ముందస్తుగా 5 కళాశాలను ప్రారంభించడం జరిగిందని, మిగతా 12 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. కేటాయించిన మెడికల్ సీట్లు తమకు వద్దని చెప్పడం జరిగిందని దీనిని రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. కూటమి నేతలు మోసపు, బూటకపు హామీలతో గెలిచారని, నాడు ప్రజలు కూటమి పార్టీలపై నమ్మకంతో ఓట్లు వేశారని, నేడు ఉన్న దుస్థితి ప్రజలు గ్రహించాలని కోరారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పథకాలను ఇస్తుంటే రాష్ట్ర శ్రీలంకగా మారిపోతుందని విమర్శించారని, నేడు సంపద సృష్టిస్తామన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏమి చేశారని సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల మీద ప్రేమలేదని, సూపర్ సిక్స్ పథకాలు ఉసేలేదని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ పేద విద్యార్థుల బంగారుభవిషత్తు కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేస్తే ఆయన తనయుడు మరో నాలుగు అడుగులు ముందుకు వేసి విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీదీవెన వంటి బృహత్తర పథకాలను అమలు చేశారని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. అయితే ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తును నాశనం చేస్తుందని విమర్శించారు. వేంటనే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నేటికి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ బృతి చెల్లించాలని లేదా ఉద్యోగాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మాజీ ఎమ్మెల్యేలు శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, డా. సుధీర్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు దాల్ మిల్ అమీర్ బాష, సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.





## విద్యార్థులు భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం

# ఆడుకుంటుంది

**విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం**

**కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**

**కావలి మార్చి 12 సూర్య న్యూస్** విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం ఆడుకుంటుందని కావలి మాజీ శాసనసభ్యులు రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు.రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్చి 12వ తారీఖున ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంలో కావలి నుండి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళా నాయకులతో కలిసి ఆయన నెల్లూరులోని ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపట్టారు.తొలుత అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం విఆర్సి సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా నడుచుకుంటూ వెళ్లారు అనంతరం జిల్లా కలెక్టర్కు నియోజకవర్గ ఇన్చార్జిలతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్న విద్యార్థులు భవిష్యత్తుతో ఆడుకుంటుందని వారికి చెందాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ఇంతవరకు చెల్లించలేదని మండిపడ్డారు.. ఇప్పటికే విద్యార్థులతో అకాడమిక్ ఇయర్ పూర్తి చేసుకొని మరో అకాడమిక్ ఇయర్లోకి అడుగుపెడుతున్న సందర్భంలో కూడా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదని తెలిపారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు న్యాయం చేస్తామని అమ్మ ఒడి విద్యా దీవెన వసతి దీవెన లాంటి క్రమం తప్పకుండా వేస్తామని వారికి మాటిచ్చారని ఆ మాట మీద నిలబడకపోవడంతో నేడు విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లల్ని చదివించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఇక బడుగు బలహీన వర్గాల పిల్లలు అయితే ఏకంగా స్కూల్ కి మానేశారని తెలిపి చెప్పారు.రాష్ట్రము మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫీజు రీయంబర్స్మెంట్ విద్యార్థి వసతి దీవెన అమ్మ ఒడి పథకాలను ప్రవేశపెట్టడంతో విద్యార్థులలో ఎంతో సుజనాత్మక వెలికి తీసిందని తద్వారా విద్యార్థులు ఉన్నత చదువుకు వెళ్ళగలిగేరని చెప్పారు.ఏడో క్లాసు నుండి ఇంటర్మీడియట్ వరకు ట్యాబ్ అందించాల్సి ఉండగా వాటికి కూడా అతిగతి లేదన్నారు. విద్యార్థులపై ఇట్లాంటి చిన్నచూపు చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే తమ వైఖరిని మానుకొని విద్యార్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో16 పంచాయతీల సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు మహిళామణులు కార్యకర్తలు అభిమానులు వాటి ఇన్చార్యులు వైఎస్ఆర్సిపి పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## రాయలసీమలో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపుల్లో....

# కూటమి ప్రభుత్వ వైఖరిపై గళమెత్తిన విద్యార్థులు

**అనంతలో హెూరెత్తిన 'యువత పోరు'... భారీగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు, వైసీపీ శ్రేణులు**

**అనంతపురంలోని జెడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ....జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ను వినతిపత్రం అందజేత**

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి...నిరుద్యోగ యువతకు భృతి, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని నేతల డిమాండ్**

**కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ సాగిన ర్యాలీ**

**అనంతపురం మార్చి 12 సూర్య న్యూస్ :** విద్యార్థి, యువత సమస్యలే అజెండాగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



అనంతపురంలో నిర్వహించిన 'యువత పోరు' హెూరెత్తింది. ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో యువత కదంతొక్కారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు భృతి అందించాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుంది. దారిపొడుగునా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేస్తూ యువత ముందుకు సాగింది. కలెక్టరేట్ వద్ద వైసీపీ నేతలు ప్రసంగించాక జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ను కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్ మెంట్ అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రతి త్రైమాసికానికీ డబ్బులు ఠంచనుగా జమ అయ్యే పరిస్థితులు ఉండేవని, కానీ నేడు 5 త్రైమాసికాలు గడిచిపోయినా బకాయిలు పడిపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారన్నారు. నిరుపేదల ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం నేడు సకాలంలో అందడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్ నిధులు రాకపోవడంతో అప్పులు చేసి తల్లిదండ్రులు కొందరు ఫీజులు కట్టుకుంటున్నారని, చివరకు ఆ అప్పులు తీర్చలేక సతమతం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో ఫీజులు కట్టలేని విద్యార్థులను కాలేజీలకు రావొద్దంటూ యాజమాన్యాలు చెబుతున్నాయని, దీంతో పిల్లలు పనులకు వెళ్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా



గత ఏడాది జనవరి%-%మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయ కుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. ఎన్నికలు అయిన తర్వాత జూన్లో అయినా ఇచ్చారా అంటే అదీలేదన్నారు. అప్పటి నుంచి ఇదే సమస్య ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్లో ఇవ్వాల్సిన వసతి దీవెన పరిస్థితి కూడా అంతేనని పేర్కొన్నారు. 2024 జనవరి- మార్చి, ఏప్రిల్-జూన్, జూలై-సెప్టెంబర్, అక్టోబర్-డిసెంబర్, 2025 జనవరి- మార్చి త్రైమాసికాలకు సంబంధించి ఒక్కో త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున రూ.3,500 కోట్లు బకాయి పెట్టారన్నారు. ఇవి కాకుండా వసతి దీవెన కింద మరో రూ.1,100 కోట్లు ఇవ్వాలని, మొత్తంగా చదువుకుంటున్న విద్యార్థులకు పడ్డ బకాయిలు రూ.4,600 కోట్లు అని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ సహా వసతి దీవెన పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉన్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఈ రెండు పథకాలకు ప్రతి ఏటా రూ.3,900 కోట్లు కావాలని, గత ఏడాది ఇచ్చింది సుమారు రూ.700 కోట్లు అయితే ఈ ఏడాది బడ్జెట్లో పెట్టింది రూ.2,600 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. అయితే ఈ పథకాల కోసం కావాల్సింది రూ.7,100 కోట్లు అని తెలిపారు. పిల్లలను చదువులకు దూరం చేసే కూటమి ప్రభుత్వ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా యువతకు ఇచ్చిన హామీలను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 20 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతి నెలా ప్రతి నిరుద్యోగికీ రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టారన్నారు. ఈ హామీని అమలు చేయాలంటే ఏడాదికి రూ.7,200 కోట్లు ఖర్చు చేయాలని, కానీ గత ఏడాది పెట్టిన బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. ఈ ఏడాది కూడా ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం అత్యంత శోచనీయమన్నారు. ఇక ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి వైయస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో 17 కొత్త మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టామని, అందులో 5 కళాశాలల్లో తరగతులు గత ప్రభుత్వంలోనే ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. మిగిలిన వాటిలో తరగతులు



ప్రారంభించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరించడానికి యత్నిస్తోందని పేర్కొన్నారు. ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం దురదష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకుని ప్రభుత్వ ఆధీనంలోనే కాలేజీలను నడపాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని.. ఈ రెండు పథకాలకు సరిపడా నిధుల విడుదలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెంచి సకాలంలో వాటిని విడుదల చేయాలని కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని, గత ఏడాది బకాయిలతో పాటు చెల్లించాలన్నారు. పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేసే చర్యలను విరమించుకోవాలని తెలిపారు. యువత పోరుకు ఐక్య విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి, వైసీపీ యుజవన విభాగం జోనల్ అధ్యక్షుడు చక్రధర్రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అధ్యక్షులు మరియు

# సీనియర్ నాయకులకు ఆహ్వానం

**భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్ అనుజ్ చందక్**

**నంద్యాల మార్చి 12 సూర్య న్యూస్ :** దేశంలో ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాలపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఏప్రిల్ 30వ తేదీ నిర్వహించే సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నట్లు భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్ అనుజ్ చందక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిల్లో ఏవైనా పరిష్కారం కాని సమస్యలపై ఏప్రిల్ 30 నాటికి అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నట్లు భారత ఎన్నికల కమిషన్ తెలిపింది. గత వారం దేశంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో జరిగిన సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల సీఈవోలు డిఇఓలు మరియు ఈఆర్ఓ లను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా చర్చించాలని అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను పరిష్కరించాలని, మార్చి 31, 2025 నాటికి తీసుకున్న చర్యల నివేదికను కమిషన్కు సమర్పించాలని ఆదేశించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ మరియు రాజ్యాంగం అమలులో రాజకీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 %డ% 1951, ఓటర్ల నమోదు నియమాలు, 1960 ఎన్నికల నియమాల నిర్వహణ, 1961 గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్లు మరియు హ్యాండ్బుక్లు (%జుజ×% వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి) స్వేచ్ఛగా మరియు నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన మరియు పారదర్శక ఎన్నికల ప్రక్రియను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లుగా రాజకీయ పార్టీలకు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారని తెలిపారు.



# వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం

**- సిడిపిఓ లక్ష్మీ భార్గవి**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 12 సూర్య న్యూస్ :** ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య మీద మనసు లగ్నం చేయగలుగుతారని సిడిపిఓ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్వచ్ఛంద సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పునర్వినియోగ శానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కిషోర దశలో బాలికలు తీసుకోవలసిన పలు జాగ్రత్తలు విశదీకరించారు. కార్యక్రమా నికి విశిష్ట అతిథిగా హాజరైన సహకార భారతి జాతీయ కార్యవర్గ సభ్యురాలు జానకి దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు అందిస్తున్న సేవలను వినియోగించుకోనీ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ప్రత్యేక ఆహ్వానితులు సహకార భారతి రాష్ట్ర మహిళా ప్రముఖ్ నళిని మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా ఆడపిల్లలు ఎదగాలని సూచించారు.కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల ప్రాజెక్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. నో ఫుడ్ వేస్ట్ , ప్రాజెక్ట్ బాల సంయుక్త ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. నేడు సుమారు లక్ష రూపాయలు విలువైన న్యాప్కిన్సుని పంపిణీ చేయడం జరిగిందన్నారు .రీ యూజబుల్ (పునర్ వినియోగించే ) శానిటరీ ప్యాడ్స్ ను 300 మంది బాలికలకు అందజేశామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ సహకారాన్ని అందించిన కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.స్త్రీ జీవితంలో రుతుక్రమం సాధారణమైన ప్రక్రియ అని, ఆ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, రాయపూడి వెంకటేశ్వరరావు ట్రస్ట్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, ట్రస్ట్ మేనేజర్ పారాల రాము, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.




# వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగ్గయ్యపేట మార్చి12 సూర్య న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు.స్థానిక వైసీపీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, రాజశేఖర రెడ్డి కన్న కలలు నెరవేర్చడానికి జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పెట్టి ,అధికారంలోకి రాగానే పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ మేలు జరిగే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. వైసీపీ దేశంలోనే అతిపెద్ద ప్రాంతీయ పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న పార్టీ అని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి పార్టీ అని అన్నారు. ఇంతటి ఆదరణ, అభిమానం ఉన్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ 15వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పటాన్ ఫిరోజ్ ఖాన్, చౌడవరపు జగదీష్, నంబూరి రవి, చల్లా సుశీల, షేక్ మునీర, దారావత్తు శ్యామల, కాసర్ల గడ్డ సీతమ్మ, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, పెంటి శ్రీనివాసరావు, బద్దు నాయక్, సైదాలి, ఇమ్రాన్ పాషా, గొట్టిపాళ్ళ సురేష్, గోగుల వెంకయ్య,గంగోలు వినోద్, అన్నాబత్తుల శ్రీనివాసరావు, వేముల మల్లేశ్వరరావు, గూడపాటి శేషగిరిరావు, మారిశెట్టి అనిల్, ఉప్పెలి పెంటయ్య, దర్శి వెంకటేశ్వర్లు, బిఎస్ఎన్ఎల్ రామారావు, నరసింహారెడ్డి,అన్నెపాక మురళి, పరిటాల పెద్ద సైదులు, దివ్వెల రామారావు, శీలం ప్రభాకర్, బండి రాజు, మందడపు జగదీష్, గడ్డం రామకృష్ణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

